ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, అక్టోబర్ 9, 2025 | సంపుటి - 22 | సంచిక 19 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గ్రామీణ డిజిటల్ కనెక్టివిటీలో
# తెలంగాణ రోల్ మోడల్

- వినూత్న విధానాలతో డిజిటల్ సమ్మిళత్వానికి బాటలు
- 'టీ- ఫైబర్' గ్రామాల పైలెట్ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం
- మంత్రి శ్రీధర్ బాబును అభినందించిన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

2



**హైదరాబాద్,అక్టోబర్8 (నినాదం):**

గ్రామీణ ప్రాంతాలకు డిజిటల్ కనెక్టివిటీని అందించడంలో 'తెలంగాణ' ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారిందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎం. సింధియా కితాబునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'టీ–ఫైబర్' గ్రామాల పైలెట్ ప్రాజెక్టు దేశానికి ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు.



## రెండు దగ్గుమందులపై
# నిషేధం

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్`టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది.

2

## గ్రూప్–1 అభ్యర్థులకు అండగా ఉంటాం

- ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు
- 2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి
- గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష



2

## బంగారం ధరల దూకుడు

రోజురోజుకు సరికొత్త రికార్డు

తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక




## అమెరికా వెళ్లేందుకు జంకు

ట్రంప్ చర్యలతో చాలామంది వెనకడుగు

తగ్గిన విద్యార్థి వీసాలా జారీ

6

**వాషింగ్టన్, నినాదం:**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విద్యార్థి వీసాలపై విధించిన కఠిన ఆంక్షలతో.. వీసాల తగ్గుదలలో భారతీయ విద్యార్థులే అగ్రస్థానంలో ఉన్నట్లు నివేదిక తెలిపింది. బెదిరింపు విధానాలు, ఆంక్షల మధ్య అమెరికా వెళ్లేందుకు భారతీయ విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఈయేడు అమెరికా వెళ్లాలనుకున్న వారు తగ్గారు. ఆగస్టులో అమెరికా సుమారు ఐదోవంతు తక్కువ విద్యార్థి వీసాలు జారీ చేసిందని, దీంతో భారతీయ విద్యార్థుల సంఖ్య పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేన్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

## రసాయనశాస్త్రంలో
# ముగ్గురికి నోబెల్



రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2025కు గాను నోబెల్ బహుమతి లభించింది. మెటల్`ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకు గాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీలకు నోబెల్ బహుమతిని అందించనున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది.

2

# బీసీ రిజర్వేషన్లపై
# స్టే ఇవ్వలేం

**నామినేషన్లు వేయకుండా ఇవ్వాలన్న పిటిషనర్లు కుదరదన్న చీఫ్ జస్టిస్**

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు
- విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు
- సమగ్ర కులగణన..బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు
- జీవోను కొట్టేయాలని పిటిషనర్ తరపున లాయర్ వాదన
- తిరస్కరించిన ధర్మాసనం...ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న
- గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు..అసెంబ్లీ తీర్మానాలపై ఆరా
- బిసి రిజర్వేషన్లపై ఇంప్లీడ్ పిటిషన్
- కూనంనేని, ఆర్ కృష్ణయ్య, ఇందిరా శోభన్‌ల దాఖలు



2

## స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

- జోహో మెయిల్‌కు మారిన కేంద్ర మంత్రులు
- ఈ జాబితాలో తాజాగా చేరిన అమిత్ షా

**న్యూఢిల్లీ, నినాదం:**

దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో కేంద్రమంత్రులు సిద్ధం అవుతున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా 'జోహో' ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు.

ZOHO Mail

2

## మా ఓపికను పరీక్షించవద్దు
## పిటిషన్లపై హైకోర్టు అసహనం

2

బిసి రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠ నేటి తీర్పు ఎలా ఉంటుందో అన్న టెన్షన్



## భారత్ నిర్ణయాలను శాసించలేం

ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం

రష్యా చమురు కొనుగోళ్లే భారత్ ఆర్థిక వృద్ధికి కారణం కాదు

ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ వెల్లడి

6

**న్యూయార్క్, నినాదం:**

అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలన ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు. ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు.



## మయన్మార్‌లో తీవ్ర విషాదం

**బౌద్ధ ఉత్సవంపై బాంబులతో దాడి**

**24 మంది మృత్యువాత..47మందికి తీవ్ర గాయాలు**

2

**న్యూఢిల్లీ,అక్టోబర్8(నినాదం):**

మయన్మార్‌లో విషాదం చోటుచేసుకుంది. బౌద్ధ ఉత్సవంపై పారాగ్లైడర్ బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది మృతి ప్రాణాలు కోల్పోయారు. 47 మంది గాయపడ్డారు. గుమిగూడిన జనంపై రెండు బాంబులు వేయడంతో 24 మంది చనిపోయారని జుంటా వ్యతిరేక పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్ అధికారి తెలిపారు.

## జాతీయ భద్రతలో
# రాజీపడ్డ కాంగ్రెస్

- ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ

2

**ముంబై,అక్టోబర్8(నినాదం):**

2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు. ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి





## భారత్‌తో యుద్ధ ప్రమాదం
# తొలగిపోలేదు

అలాంటిది వస్తే ఈసారి మాదే పైచేయి

పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్

6

**లాహోర్, నినాదం:**

ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్బాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. పాక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు.

# కాంగ్రెస్‌లో సమసిన పంచాయితీ

- పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన

2

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడిరది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.





## కాలిఫోర్నియాలో
# దీపావళి సెలవు

ప్రకటన చేసిన గవర్నర్

2

**శానిఫ్రాన్సిస్కో, నినాదం:**

దీపావళి మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ప్రాచుర్యం పొందింది. అగ్రరాజ్యం అమెరికాలోనూ దీన్ని ఘనంగా నిర్వహిస్తారు. తాజాగా కాలిఫోర్నియా ఈ పండగను అధికారిక సెలవు రోజుగా ప్రకటించింది. కాలిఫోర్నియా గవర్నర్ న్యూసమ్ ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు.

## బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు



- మంటల్లో ఆరుగురు దుర్మరణం
- పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు
- ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

5

## నేడు జగన్ పర్యటన

భారీగా ఏర్పాటు చేస్తున్న వైకాపా శ్రేణులు

మాజీ సీఎం వైఎస్ జగన్ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది.. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించనున్నారు. తాజాగా జగన్ పర్యటన షెడ్యూల్ విడుదల చేశారు.. బుధవారం ఉదయం 9.20 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరుతారు.



5



## రూ.1.14 లక్షల కోట్ల
## పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

- వివిధ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం
- రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్

5

## గ్రామీణ డిజిటల్ కనెక్టివిటీలో 'తెలంగాణ' రోల్ మోడల్

ఆయన అధ్యక్షతన బుధవారం దిల్లీలో నిర్వహించిన 'స్టేట్ గవర్నమెంట్ ఐటీ మినిస్టర్స్ అండ్ ఐటీ సెక్రటరీస్ రౌండ్ టేబుల్' సదస్సులో వినూత్న విధానాలతో డిజిటల్ సమ్మిళత్వానికి 'తెలంగాణ' బాటలు వేస్తుందంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును ప్రత్యేకంగా అభినందించారు. 'లాస్ట్–మైల్ ఫైబర్ కనెక్టివిటీ' గ్రామీణ సమూహాలను ఎలా మార్చగలదో తెలంగాణ చేసి చూపించిందని కొనియాడారు. 'టీ–ఫైబర్' నమూనాను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఇతర రాష్ట్రాలకు కూడా సహకారం అందించాలని కోరారు. ఈ పైలెట్ ప్రాజెక్టును ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సమ్మిళిత వృద్ధికి డిజిటల్ సమానత్వమే పునాది: మంత్రి శ్రీధర్ బాబు

'డిజిటల్ సమానత్వం సమ్మిళిత వృద్ధికి పునాది. గ్రామీణ–పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న డిజిటల్ అంతరాన్ని తగ్గించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. అందుకు అనుగుణంగానే పకడ్బందీ ప్రణాళికలను రూపొందించి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం. వినూత్న విధానాలతో ముందుకెళ్తున్నాం. భావితరాల కోసం పటిష్ఠమైన డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నాం' అని రాష్ట్ర ప్రభుత్వం తరపున రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'డిజిటల్ ఫలాలు మారుమూల ప్రాంతాల్లో ఉన్న చివరి వ్యక్తి వరకూ చేరాలన్నదే మా లక్ష్యం. టీ–ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలకు తక్కువ ఖర్చుతో హై–స్పీడ్ కనెక్టివిటీని అందించేందుకు కృషి చేస్తున్నాం. డిజిటల్ ఇండియా, భారత్ నెట్ లక్ష్యాలకు అనుగుణంగా ఫైబర్–టు–ది–హోమ్ నెట్‌వర్క్ ద్వారా ఈ–గవర్నెన్స్, విద్య, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ వ్యవస్థాపకత తదితర సేవలను ప్రజల ముంగిటకే సమర్థవంతంగా చేర్చుతున్నాం' అని చెప్పారు. 'భారత్ నెట్' అమలులో వేగం పెంచాలని, రైట్ ఆఫ్ వే సవాళ్లను పరిష్కరించాలని, దేశ, రాష్ట్రాల డిజిటల్ ఆస్తులను పరిరక్షించేందుకు సైబర్ భద్రత ఫ్రేమ్ వర్క్ లను బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కేంద్రాన్ని కోరారు. ఈ అంశాల్లో రాజకీయాలకు అతీతంగా కేంద్రంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టీ–ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రెండు దగ్గుమందులపై నిషేధం

**హైదరాబాద్, నినాదం:**

రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్`టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల ఔషధాలుగా పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గు మందు వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పీఫ్రెష్`టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణించి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలో తయారు చేసిన కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించండిరది.

## గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

**హైదరాబాద్, నినాదం:**

గ్రూప్–1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్`1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్`1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

## మయన్మార్‌లో తీవ్ర విషాదం

47 మంది గాయపడ్డారని చెప్పారు. బౌద్ధ మూలాలతో కూడిన జాతీయ సెలవుదినం అయిన థాడిరగ్యుట్ పండుగ కోసం సోమవారం సాయంత్రం చాంగ్ యు టౌన్‌షిప్‌లో సుమారు 100 మంది గుమిగూడి ఉండగా ఈ దాడి జరిగింది. థాడిరగ్యుట్ పండుగను లైట్ల పండుగ అని కూడా పిలుస్తారు. మయన్మార్ అంతటా కొవ్వొత్తులు, లాంతర్లు. సామూహిక సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సమావేశం సైనిక నిర్బంధం, రాబోయే ఎన్నికలను నిరసిస్తూ.. అలాగే ఆంగ్ సాన్ సూకీతో సహా రాజకీయ ఖైదీల విడుదల కోసం కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. 2021 తిరుగుబాటులో సైన్యం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి మయన్మార్ అంతర్యుద్ధంలో కొట్టుమిట్లాడుతోంది. అప్పటి నుంచి 5,000 మందికి పైగా పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. అంతర్జాతీయ ఆంక్షల కారణంగా విమానాలు, జెట్ ఇంధన కొరత మధ్య తరచుగా ఆకాశం నుంచి మోర్టార్ తూటాలను జారవిడిచే పారామోటర్ దాడులను సైన్యం ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో కూడా చాంగ్ యు టౌన్‌షిప్‌లో కూడా ఇలాంటి దాడులు జరిగినట్లుగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదించింది. ఇక సైన్యం తిరుగుబాటు తర్వాత మొదటిసారిగా డిసెంబర్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి.



# బీసీ రిజర్వేషన్లపై స్టే ఇవ్వలేం

**హైదరాబాద్,అక్టోబర్8(నినాదం):**



బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటి నుంచి పెండిరగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బు టటెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరపు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జనాభా ఆధారం అంటున్నారని, ఎస్సీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్సీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరపు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరపున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజా సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు.

శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలల పాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన సభలు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా? ఆర్టికల్ 200ను గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారు. వారు నిర్ణయం తీసుకోకపోవడంతో వ్యవస్థ స్తంభించిపోతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. వారి చర్యల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోతున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులున్నాయని అభిషేక్ సింగ్ వాదించారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదు. సమగ్ర అధ్యయనం తర్వాతే బీసీ బిల్లు చేశారు, జీవో తెచ్చారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబరు 9పై నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తరపున పూర్తి స్థాయి వాదనలు సమర్పిస్తాం అని సింఘ్వీ కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు గురువారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

### బిసి రిజర్వేషన్లపై ఇంప్లీడ్ పిటిషన్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రిజర్వేషన్ల పెంపు జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఇదే విషయమై సుప్రీంకోర్టులో కేసు వివరాలను సీజే అడిగి తెలుసుకున్నారు. రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టులో తేల్చుకోవాలని సుప్రీంకోర్టు పిటిషన్లను డిస్మిస్ చేసిందని ఏజీ గుర్తుచేశారు. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ను సవాలు చేస్తూ బి. మాధవరెడ్డి, సముద్రాల రమేశ్‌లు పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. మంగళవారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు ఈ పిటిషన్‌లు వేశారు.

### మా ఓపికను పరీక్షించవద్దు

పిటిషనర్లను ఉద్దేశించి తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇదే చివరి విచారణ కాదని.. అన్ని అంశాలనూ ప్రస్తావించొద్దని సూచించింది. తమ ఓపికను పరీక్షించకండంటూ పిటిషనర్లను ఉద్దేశించి సున్నితంగా హెచ్చరించింది. గంటలకొద్దీ ఒకే అంశం ప్రస్తావించి, తమ సమయాన్ని వృథా చేయొద్దని చెప్పింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు. జీఓ పై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పిటిషనర్ లాయర్లు ఇన్నిగంటలు వాదనలు వినిపిస్తే.. మాకు అవకాశం వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఫోర్జరీ అనుకుంటున్నారా.. వాస్తవాలు తెలియకుండా పిటిషనర్లు ఎలా మాట్లాడుతారని అన్నారు. లంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో బుధవారం కీలక విచారణ సాగింది. బీసీల్లో వర్గాల వారీగా రిజర్వేషన్ల కేటాయింపు జరగలేదని పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో, విచారణ వాడివేడిగా కొనసాగింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరపున లాయర్ సుదర్శన్ వాదనలు వినిపించారు. అయితే, నిరంతరం అదే అంశాలను పునరావృతం చేస్తూ కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని హైకోర్టు హెచ్చరించింది. ఇది చివరి విచారణ కాదు. అన్ని అంశాలను ఒకేసారి ప్రస్తావించవద్దు. మా ఓపికను పరీక్షించకండని కోర్టు స్పష్టం చేసింది.

### బిసి రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠ

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ వాయిదా పడిరది. అయితే విచారణ ప్రారంభమైన కాసేపటికే వాయిదా వేస్తూ ధర్మాసనం ప్రకటించింది. మధ్యాహ్నం 12.30 గంటలకు వాయిదా వేసింది హైకోర్టు. తొలుత విచారణ ప్రారంభమవగానే.. రిజర్వేషన్లపై ప్రస్తుత పరిస్థితి ఏంటని ప్రశ్నించింది హైకోర్టు. సుప్రీంకోర్టులో జరిగిన విచారణపైనా హైకోర్టు ధర్మాసనం ఆరా తీసింది. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని పేర్కొన్న ధర్మాసనం.. విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. కాగా, బీసీ రిజర్వేషన్లపై 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి మధ్యాహ్నం హైకోర్టు విచారించింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. కాగా, బీసీ రిజర్వేషన్లపై అంశంపై తెలంగాణ హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో అని తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపనుంది. హైకోర్టు నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికల భవితవ్యం తేలనుంది. సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం.. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి అవకాశం లేదు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం రిజర్వేషన్లు 67 శాతానికి పెరిగాయి. బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించింది ప్రభుత్వం. హైకోర్టు ఒకవేళ ఈ జీవోను కొట్టివేస్తే స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడే అవకాశం ఉంది.

## రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**న్యూఢిల్లీ, నినాదం:**

రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2025కు గాను నోబెల్ బహుమతి లభించింది. మెటల్`ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకు గాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీలకు నోబెల్ బహుమతిని అందించనున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది. వీరు కొత్త రకం మాలిక్యూలర్ ఆర్కిటెక్చర్ అభివృద్ధి చేసినట్లు నోబెల్ కమిటీ వెల్లడిరచింది. గతేడాది కూడా రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి లభించింది. ప్రొటీన్లపై విశేష పరిశోధనలు చేసిన డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ జంపర్‌లు ఈ పురస్కారం అందుకున్నారు. కాగా, ఈ ఏడాది ఇప్పటికే వైద్య శాస్త్రంలో బ్రంకోవ్, ఫ్రెడ్ రామ్స్‌డెల్, డాక్టర్ షికోమ్ సకాగుచీకి నోబెల్ బహుమతి ఎంపికయ్యారు. అలానే భౌతిక శాస్త్రంలో జాన్ క్లార్క్, జాన్ ఎం మార్టినిస్, మైఖేల్ హెచ్ డెవొరెట్‌ను నోబెల్ కమిటీ ప్రకటించింది. గురువారం సాహిత్యం, శుక్రవారం శాంతి బహుమతి, అక్టోబర్ 13న అర్థశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్న వారి పేర్లను ప్రకటిస్తారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను అందజేస్తారు.

## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్



మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడిరచాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిరదని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

## కాంగ్రెస్‌లో సమసిన పంచాయితీ

తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిరదన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడిరచారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడిరద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశం ఇచ్చారని... పార్టీ లైన్ దాటే వ్యక్తిని కానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నేను ఆ మాట అనకపోయినా క్షమాపణలు చెబుతున్నా. పత్రికా కథనాలతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నా. మంత్రి అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు. కాంగ్రెస్ నేతలమంతా సామాజిక న్యాయం కోసం పని చేస్తాం అని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నట్లుగా వ్యాఖ్యలు సోషల్‌మీడియా లో రావడం.. వాటిపై లక్ష్మణ్‌కు మార్ ఓ వీడియో విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. తనపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారని, మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని అందులో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు మంత్రుల మధ్య ఉన్న విభేదాలు.. ఇప్పుడు బహిర్గతమయ్యాయన్న చర్చ జరిగింది. తాజాగా బుధవారం మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్య నేతల చొరవతో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. దీంతో పార్టీలో ఐక్యతను రక్షించేందుకు సంకేతం ఇచ్చారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అడ్లూరి లక్ష్మణ్ ఇబ్బంది పడ్డారు. అందుకే భేషరతుగా క్షమాపణ చెప్పడం జరిగింది. అన్ని విషయాలు కుటుంబ సంబంధ సమస్యలుగా మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ఈ సమస్యను ఇంతటితో ముగించాలనే కోరుతున్నాను అని స్పష్టం చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పని చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.

## స్వదేశీ టెక్నాలజీకి ఆదరణ

మొదటిపేజీ తరువాయి

ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడిరచారు. హలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. నా కొత్త మెయిల్ అడ్రస్ గురించి అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో 'ఆత్మనిర్భర్' స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు. జీమెయిల్, మైక్రోసాఫ్ట్ ఔట్ లుక్‌కు పోటీగా జోహో మెయిల్ ను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈమెయిల్‌లోకి అమిత్ షా మారగా.. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే కేబినెట్ ప్రజెంటేషన్ తయారు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడిరచిన సంగతి తెలిసిందే. జోహో రూపొందిన మెసేజింగ్ యాప్ 'అర్టై'ని వాడాలంటూ ధర్మేంద్ర ప్రదాన్ ఇంతకుముందు పిలుపునిచ్చారు. ప్రస్తుతం అర్టైకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ యాప్‌ను విపరీతంగా డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. యూజర్ల ప్రైవసీ కోసం త్వరలోనే 'అర్టై'లోనూ ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని జోహో సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు తాజాగా వెల్లడిరచిన సంగతి తెలిసిందే. ఇందులో సమాచార గోప్యతపై పెద్దఎత్తున చర్చ జరుగుతోన్న సమయంలో ఈ స్పందన వచ్చింది.

## బంగారం ధరల దూకుడు

**హైదరాబాద్, నినాదం:**

ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య ఆదేశం**



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్8 (నినాదం) : అక్టోబర్ 9 నుండి ప్రారంభం కానున్న స్థానిక సంస్థల నామినేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి నామినేషన్ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు.గురువారం ఉదయం నుండి వనపర్తి జిల్లాలోని 8 మండలాలకు సంబంధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది.నామినేషన్ ఫారం స్వీకరణ ప్రక్రియ ఏ విధంగా ఉంటుంది, ఫారంలో పూరించాల్సిన అంశాలు ఏమిటి, రిటర్నింగ్ అధికారి హాలులో నామినేషన్ వేసేందుకు ఎంతమందిని అనుమతించాలి, పరిశీలించాల్సిన అంశాలు ఏమిటి అనే విషయాలను మరోసారి అవగాహన కల్పించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, శ్రావ్య, రంజిత్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు


**Altum Credo Home Finance**

**అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ కార్యాలయము : ఫ్లోర్ నెం. 7, కల్పతరు ఇన్ఫినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణె - 411005. మహారాష్ట్ర (ఇండియా).

**స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకం కోసం వేలం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకంగా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది **అల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** ఇకమీదట ACHFL గా పిలువబడును కు తనఖా/ కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తు(లు)లను సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ACHFL యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడి మరియు వాటిని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి ACHFL కు బకాయి ఉన్న భవిష్య వడ్డీ మరియు వ్యయాలతోపాటు దిగువ తెలిపిన మొత్తాలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిన 11 నవంబర్, 2025 (మంగళ వారం) ఉ.11.30 గం.ల నుండి సా. 4.30 గం.ల మధ్య అమ్మబడును.

| రుణగ్రహీత(లు)/సహ- రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నెం.(LAN) | | | | |
|---|---|---|---|---|
| 1) కుర్వ పెద్దయ్య, 2) కుర్వ మహేశ్వరమ్మ/ LAN : 1542020100016 | | | | |
| స్వాధీనతా తేది | రాబట్టుకొను బకాయిలు (సెక్యూర్డ్ బకాయిలు) | రిజర్వు ధర | మినిమం బయానా | టెండర్లు తెరుచు తేది(లు) & సమయం |
| 05.10.2024 | తేది: 09.07.2024 నాటికి రూ.9,48,223/- ఎన్‌పిఏ తేది: 30.06.2024 | రూ. 10,98,500/- స్థిరాస్తి రిజర్వు ధర కంటే తక్కువకు అమ్మబడదు. | రూ. 1,09,850/- | 11 నవంబర్, 2025న ఉ.11.30 గం.ల నుండి సా. 4.30 గం.ల వరకు |

**సెక్యూర్డ్ ఆస్తి వివరణ**

సబ్ రిజిస్ట్రార్ జోగులాంబ గద్వాల్ కార్యాలయంలోని అధికార పరిధి క్రింద జోగులాంబగద్వాల్ రెవెన్యూ జిల్లా, రాజోలి మండలం, తుమ్మిళ్ళ గ్రామ పంచాయతీ శివారు వద్ద 88.8 చ.గ.ల మొత్తం సైట్ విస్తీర్ణం 800 చ.అ.ల ప్లింత్ ఏరియాతో పాటు 88.8 చ.గ.ల విస్తీర్ణం, ఇం.నెం.2-67గల నివాసి ఇంటితో ఆర్‌సిసి రూఫ్ నివాసిత భవనము యావత్తు. **సరిహద్దులు : తూర్పు** : చిన్న పెద్దయ్య ఇల్లు, **పడమర** : కుర్వ లక్ష్మన్నకు చెందిన ఖాళీ సైట్, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : సుంకిరెడ్డికి చెందిన ఖాళీ సైట్.

**నియమ నిబంధనలు :**
1) ఆస్తి తనిఖీ : 17.10.2025న మ. 12.30 గం.ల నుండి సా. 4.30 గం.ల వరకు. 2) బయానా దాఖలుకు ఆఖరు తేది & సమయం : ఇకమీదట ఇఎండిగా పిలువబడును : 11 నవంబర్, 2025న ఉ. 11.30 గం.ల లోగా. 3) సవివరమైన నియమ నిబంధనల కోసం మా వెబ్‌సైట్ https://altumcredo.co.in/SARFAESI చూడండి. 4) అధీకృత అధికారి చైతన్య పగడాల : 9849884445.

సం/-
అధీకృత అధికారి:
అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)

ప్రదేశం : గద్వాల్ రెవెన్యూ, తెలంగాణ
తేది : 09.10.2025



**Canara Bank** Syndicate

రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ నార్త్, నెం. 3-5-168/1234, 1వ అంతస్తు, శాంతి టాకీస్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500029
బ్రాంచ్: నారాయణపేట్ (1407)

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకముందు "చట్టము"గా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుటకు నోటీసు శ్రీ బొల్లు వెంకటేష్ తండ్రి శ్రీ బొల్లు కనకప్ప**

Ref: 1407/SARFAESI/1407619012600/2025-26 తేది: 06.10.2025

**దిగువ వారికి: రుణగ్రహీత: శ్రీ బొల్లు వెంకటేష్ తండ్రి శ్రీ బొల్లు కనకప్ప,** ఇంటి నెం. 5-91, కోటకొండ, నారాయణ్‌పేట్-509210, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, **హామీదారు: నూనె స్వాతి భర్త శ్రీ నూనె మురళి,** ఇంటి నెం. 4-1-45/ఎ, చౌక్ బజార్, నారాయణ్‌పేట్-509210, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ.

SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవబడుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(8) క్రింద కెనరా బ్యాంక్, **నారాయణ్‌పేట్ బ్రాంచ్ 1407,** హైదరాబాద్, తెలంగాణ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారును (ఇకముందు "సెక్యూర్డ్ క్రెడిటార్"గా రెఫర్ చేయబడును) నియమించి సదరు చట్టము క్రింద ఈ నోటీసు జారీ చేయడమైనది.

సెక్యూర్డ్ క్రెడిటార్ చట్టములోని సెక్షన్ 13(2) క్రింద తేది: **11-07-2025**న డిమాండ్ నోటీసు జారీ చేసి రుణగ్రహీత/సంస్థ అయిన **శ్రీ బొల్లు వెంకటేష్ తండ్రి శ్రీ బొల్లు కనకప్ప మరియు శ్రీమతి నూనె స్వాతి భర్త శ్రీ నూనె మురళి లను** సదరు నోటీసు స్వీకరణ తేదీల నుండి 60 రోజులలోగా డిమాండ్ చేసిన మొత్తము అనగా **రూ. 5,75,971.24 (రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్కటి మరియు పైసలు ఇరవై నాలుగు మాత్రమే)** మరియు వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా నోటీసు జారీ చేసిన విషయం మీకు విధితమే.

సదరు రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) పైన తెలిపిన డిమాండ్ నోటీసులోని బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున అధీకృత అధికారి చట్టములోని సెక్షన్ 13(4) క్రింద **తేది: 23-09-2025 నాటి స్వాధీనతా నోటీసులో తెలిపిన** సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది. తదుపరి, సదరు లాంఛనము/భౌతికముగా చేసుకున్న స్వాధీనతా నోటీసును **తేది: 23-09-2025 నాటి విశాల నేత్రం (తెలుగు) మరియు పబ్లిక్ చాయిస్ (ఇంగ్లీషు) దినపత్రికలలో** ప్రచురించినారు.

SARFAESI యాక్ట్, 2002లోని నిబంధనలు అనుసరించి SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవబడుతూ ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులలోగా రుణ బకాయి మొత్తం **రూ. 5,75,971.24 (రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్కటి మరియు పైసలు ఇరవై నాలుగు మాత్రమే)** ప్లస్ తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయములతో పూర్తిగా చెల్లించి సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా స్వాధీనము చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను రీ క్లెయిమ్ చేసుకొని మరియు విడిపించుకొనుటకు ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని కోరుతూ విఫలమైనచో సదరు చట్టము క్రింద దిన పత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించి క్రింద తెలిపిన విధానములలో ఏదైన ఒక దానిని అనుసరించి సెక్యూర్డ్ ఆస్తులను అమ్మబడును: **(1)** ఆస్తుల కొనుగోలులో ఆసక్తి కలిగిన వారి నుండి లేదా సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు నిర్వహించు వ్యక్తుల నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా **(2)** ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా **(3)** ఇ-వేలం విధానముతో కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా **(4)** ప్రైవేట్ ఒప్పందం ద్వారా

**ఆస్తి వివరములు మరియు పూర్తి వివరణ**

మహబూబ్‌నగర్ జిల్లా, నారాయణ్‌పేట్ మం॥, కోటకొండ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 130 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస గృహము ఇంటి నెం. 5-110 గా గల ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** బి. వెంకటమ్మ ఇల్లు, **దక్షిణం:** కావలి కిష్టప్ప ఇల్లు, **తూర్పు:** బి. రాజు ఇల్లు, **పడమర:** 25' వెడల్పు రోడ్డు & శేనపల్లి దస్తప్ప ఇల్లు.

**ఆస్తి యజమాని: శ్రీ బొల్లు వెంకటేష్ తండ్రి శ్రీ బొల్లు కనకప్ప.**

సదరు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా ఏ సమయములోనైన సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు కలిగి ఉన్నారు, విఫలమైనచో చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తులను విడిపించుకొను హక్కు కోల్పోవుదురు. సదరు చట్టము/లేదా అమలులో గల ఏవైన ఇతర చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించు హక్కులకు భంగం కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 06.10.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ కెనరా బ్యాంక్


# రిజర్వేషన్లపై వీడని ఉత్కంఠ..

**హైకోర్టు కేసు పెండింగ్..**
**అయోమయంలో ఆశావహులు**
**జిల్లాలో మూడు బీసీ స్థానాలకు**
**మొదటి విడతలోనే**
**షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు**
**నేటి నుండి నామినేషన్ల స్వీకరణ**
**రెండు రోజులే గడువు.. 15న**
**అభ్యర్థుల ఫైనల్**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్8 (నినాదం): స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 42% రిజర్వేషన్లపై హైకోర్టులో దాఖలైన కేసు పెండింగ్ పడడంతో ఆశావహులంతా తీవ్ర సందిగ్ధంలో పడ్డారు. సుప్రీంకోర్టులో కేసు డిస్మిస్ కావడంతో అంత ఊపిరి పీల్చుకున్న హైకోర్టు తీర్పును పెండింగ్లో పెట్టడంతో నేటి నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పై అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే నిరాకరించడంతో ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరగనున్నాయి. కాగా జిల్లాలో జెడ్పీటీసీ మొదట విడత ఎన్నికలలో 5 బీసీ, 3 జనరల్, 5 ఎస్టీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ రెండు రోజులే ఉండడం బిసి రిజర్వేషన్లపై కోర్టు తీర్పు ఇంకా స్పష్టత రాకపోవడంతో అభ్యర్థులు ఏం చేయాలో అర్థం కాక సతమతపడుతున్నారు.

**నేటి నుండి నామినేషన్ల స్వీకరణ..**
మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు జరగనుంది. అందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 13న అప్పీల్ స్వీకరణ, అక్టోబర్ 14న అప్పీల్ విచారణ జరగనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉండగా, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు.

**మొదటి విడతలో జెడ్పీటిసిలు 11, ఎంపిటిసిలు 113 స్థానాలకు ఎన్నికలు...**
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 22 జెడ్పీటిసి స్థానాలకు గాను 11 స్థానాలు, 233 ఎంపిటిసిలు స్థానాలకు గాను 113 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. భద్రాచలం, కరకగూడెం, జూలూరుపాడు మండలాలు బీసీ స్థానాలు, దుమ్ముగూడెం, ఆళ్లపల్లి, గుండాల మండల జెడ్పీటిసి స్థానాలు జనరల్ కు, చర్ల, అశ్వాపురం, బూర్గంపాడు, మణుగూరు, పినపాక మండలాలు ఎస్టీ స్థానాలకు రిజర్వు చేయబడ్డాయి. భద్రాచలం 14, చర్ల 12, దుమ్ముగూడెం 13, ఆళ్లపల్లి 5, అశ్వాపురం 12, బూర్గంపాడు 17, గుండాల 5, కరకగూడెం 5, మణుగూరు 11, పినపాక 9, జూలూరుపాడు 10 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. కాగా హైకోర్టు తీర్పు నేపథ్యంలో బిసి స్థానాలలో మార్పులు ఉంటాయా..? లేక నోటిఫికేషన్ యథావిధిగా కొనసాగుతుందా అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ కోర్టు తీర్పు పెండింగ్ నేపథ్యంలో ఆశావహులు ఊగిసలాటలో ఉన్నారు. నామినేషన్ల స్వీకరణ గడువు సైతం రెండు రోజులు మాత్రమే ఉండడంతో అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది.

**నామినేషన్లు టి - పోల్ లో అప్లోడ్..**
రిటర్నింగ్ ఆఫీసర్లు స్వీకరించిన నామినేషన్లను అదే రోజు టి-పోల్ సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. ప్రతి రోజు సాయంత్రం నాటికి రోజువారీ నివేదికలు సమర్పించనున్నారు. తహసీల్దార్లు (మండల ఎంసిసి నోడల్ అధికారులు) ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాల నివేదికలను సేకరించి జిల్లా నోడల్ అధికారులకు పంపనున్నారు. జెడ్పీటిసి నామినేషన్ల ప్రక్రియ సంబంధిత ఆర్డీవో / సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగనున్నది. తుది అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత బ్యాలెట్ పేపర్ తయారీ, ముద్రణను తెలుగు వర్ణమాల క్రమంలో ఖచ్చితత్వంతో తయారు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాలు జారీ చేశారు.

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని**
**మొదటి విడత ఎన్నికల**
**నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి**
**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై**
**వీడియో కాన్ఫరెన్స్ ఎన్నికల సంఘం కమిషనర్**




పెద్దపల్లి (ప్రతినిధి,అక్టోబర్ 8 (నినాదం) : స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ,ఎం.పి.టి.సి.,జెడ్పీటిసి ఎన్నికల సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పీటీసీ పరిధిలోని ఓటరు జాబితా విధానాలు ప్రచురించాలని అన్నారు.అక్టోబర్ 9 నుండి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించాలన్నారు. ఎంపీటీసీ,జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారుల వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని,ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు.నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం అక్టోబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని,అక్టోబర్ 14 నాడు అప్పీళ్ల పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని,అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు,పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాలు జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మొదటి విడతలో పెద్దపల్లి జిల్లాలో 68 ఎంపిటిసి, 7 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.రిటర్నింగ్ అధికారులకు, ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ పూర్తయిందని, నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రత కల్పించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్,డీపీఓ వీర బుచ్చయ్య, ఆర్డీవోలు గంగయ్య ,సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు ఏదైనా ఎన్నికలకు సిద్ధం




**అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి**
**బాకీ కార్డులతో కాంగ్రెస్ బండారం బయట పెట్టాలి**
**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి (ప్రతినిధి, అక్టోబర్8 (నినాదం) : కోర్టు తీర్పు ఏదైనా ఎన్నికలకు సిద్ధమని, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం గోపాల్ పేట మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాకీ కార్డుతో కాంగ్రెస్ పార్టీ బండారం బయటపెట్టాలని, గతంలో జనరల్ స్థానాలలో బిసి లకు బోనస్ కల్పించామని, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని, అమలుకాని హామీలు ఇచ్చి ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని అన్నారు. బాకీ కార్డులు ఇంటింటికి తిరిగి ఇచ్చి వాళ్ల ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు బకాయిపడ్డ రూపాయలు ఎన్నో తెలియజేయాలని, ఇదే మన ఎన్నికల అస్త్రం అని ఉద్బోధించారు. ముఖ్యంగా ప్రతి గ్రామ కమిటీ సమావేశం అయి ఓటర్ లిస్టును నిశితంగా పరిశీలించి కాంగ్రెస్ ఓటు పోలింగ్ బహిర్గతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. మోసపూరితమైన హామీ ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ కరువైందని, ప్రతి నోటా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని ఆయన నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు, మాజీ ఎంపిపి సంధ్య తిరుపతయ్య, చంద్రశేఖర్, తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్, మాన్య నాయక్, శేఖర్, శ్రావణ్ కుమార్, కుర్రోళ్ళ భాస్కర్, వడ్డెమాన్ రవి, నాగరాజు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


**యూనియన్ బ్యాంక్ Union Bank of India**

**చందూర్ బ్రాంచ్ (SOL ID: 24731) -మహబూబ్‌నగర్ రీజియన్**
మొబైల్ నెం. 9949981994.
ఇ-మెయిల్ ఐడి: ubin0820156@unionbankofindia.Bank

REF:24731/SARFAESIA/SALE NOTICE/46155414/2025-26 DATE: 08.10.2025

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

దిగువవారికి: దరఖాస్తుదారు: శ్రీ రాంప్రసాద్ మిర్యాల, చిరునామా-1: తండ్రి కృష్ణయ్య, ఇంటి నెం. 11-130/1, రాంప్రసాద్ హాస్పిటల్, చందూర్ మం॥, చందూర్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508255. సహ-దరఖాస్తుదారు: శ్రీ మిర్యాల శ్యామ్ ప్రసాద్, చిరునామా: ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్ 5, ప్లాట్ నెం. 36, జె. రామారావ్ అపార్ట్‌మెంట్స్, హుండా కాంప్లెక్స్, చందూర్, మొబైల్: 9494320909. చిరునామా 2: తండ్రి కృష్ణయ్య, ఇంటి నెం. 3-12-92/4డి/202, ఉషోదయ రెసిడెన్సీ, రాక్ టౌన్ కాలనీ, ఎల్‌బి నగర్, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500068. మొబైల్ నెం. 8008384855.
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ మిర్యాల రాంప్రసాద్ కి చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 24731-చందూర్ బ్రాంచ్, నల్గొండ జిల్లా-508225** వారు తేది: **20-06-2025** తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్దీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్దీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ **13(4)** క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను తేది: **03-09-2025**న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల** తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి యొక్క వివరణ**

మిర్యాల రాంప్రసాద్ కు చెందిన ఆస్తి. తెలంగాణ, నల్గొండ జిల్లా, చందూర్ గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 12తో 150.00 చ॥గ॥ల విస్తీర్ణములోని సేల్ డీడ్ ప్రకారం మరియు వాస్తవ ప్రకారం 132.70 చ॥గ॥లు గల నివాస భవనము ఇంటి నెం. 12-11/2/ఎ ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 25'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** సంగిశెట్టి నారాయణ ఇల్లు, **ఉత్తరం:** గుర్రం బిక్షమయ్య ఇల్లు, **దక్షిణం:** సంగిశెట్టి కృష్ణయ్య ఖాళీ స్థలం.

తేది: 08.10.2025 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: చందూర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చందూర్ బ్రాంచ్



**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV

| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తుని సబ్ రిజిస్ట్రార్, తొండంగి మండలం, రావికంపాడు గ్రామపంచాయతీ, రావికంపాడు, 2 బిట్‌లను కలిగి ఉన్న ఖాళీ స్థలం: ఐటం నెం. 1: 647-22 చ॥గు॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. ఆర్.ఎస్. నెం. 46/21 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 2వ బిట్, సిద్ద వెంకన్నదోద, సత్తిబాబు, చెల్లారావు స్థలం 116-0" అడుగులు, దక్షిణం: ఎ.పి. నాగారం రోడ్ 49-6" అడుగులు, పడమర: గుర్తి పాపారావు మరియు ఇతరుల స్థలం 117-0" అడుగుల, ఉత్తరం: సిధా వెంకటరావు భూమి 50-06" అడుగుల. ఐటం నెం. 2: ఖాళీ స్థలం విస్తీర్ణము 28-31 చ॥గు॥ల స్థలం. ఆర్.ఎస్.నెం. 45/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు గల మార్గం 4-6" అడుగులు, దక్షిణం: సిద్ద వెంకన్న దొర స్థలం 56-6" అడుగులు, పడమర: 1వ బిట్ 4-6" అడుగులు, ఉత్తరం: సిద్ద వెంకటరావు భూమి 56-9" అడుగులు. పైన పేర్కొన్న రెండు ఐటములలో మొత్తం 675-53 చ॥గు॥ల స్థలం, ఆర్‌సిసి భవనం (ప్లింత్ ఏరియా 1208 చ॥అ॥లు) పన్ను రశీదు ప్రకారం డోర్ నెం. 2-50/1 కలిగి ఉంది, అందులో అన్ని సౌలభ్య హక్కులతో. | | |
| 47 | 1. శ్రీమతి లక్ష్మినరసమ్మ తనూరి ....రుణగ్రహీత, 2. శ్రీ గోపాల్ తనూరి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 20-35, రజిక బజార్, నందిగామ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521185. రుణ దరఖాస్తు నెం. AP/VWD/IBPT/A000000029. రూ. 9,10,000/-. | 05-09-2025 | 18/09/2025 & 08/09/2025 నాటికి రూ. 8,47,448/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కృష్ణ జిల్లా, నందిగామ టౌన్ మరియు మం॥, డోర్ నెం. 20-35 వద్ద ఆర్.ఎస్ నెం. 522/3ఎలో 96.8 చ॥గు॥ల విస్తీర్ణముతో నిర్మించబడిన ఆర్‌సిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తనూరి వెంకటేశ్వర రావ్ ఆస్తి, దక్షిణం: యాలం సీతారావమ్మ ఆస్తి, పడమర: పల్లెపు నరసమ్మ ఆస్తి, ఉత్తరం: బజారు. | | |
| 48 | 1. శ్రీ కోటేశ్వరరావ్ దండమూడి ....రుణగ్రహీత, 2. శ్రీమతి సింధూర దండమూడి ...సహ-రుణగ్రహీత, నివాసం: 1-150/ఎ, వార్డు నెం. 5, గోపాపురం గ్రా॥, చర్చి దగ్గర, బాపట్ల, ఆంధ్రప్రదేశ్ - 522310. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000562. రూ. 6,35,000/-. | 05-09-2025 | 11/09/2025 & 07/09/2025 నాటికి రూ. 6,54,618/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఎస్ఆర్ఓ, బాపట్ల మం॥, గోపాపురం గ్రామపంచాయతీ, గోపాపురం గ్రా॥లోని డి.నెం. 148/3బి వద్ద 242 చ॥గు॥లు విస్తీర్ణములో ఉన్న ఆస్తి నివాస స్థలం మరియు నిర్మాణంలో ఉన్న డోర్ నెం. 1-150, అసెస్మెంట్ నెం. 83 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దండమూడి అంకులు కు చెందిన ఇంటి స్థలం, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: దండమూడి వీరయ్యకు చెందిన ఇంటి స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు. రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 12857/2024, తేది: 20-08-2024 ఎస్ఆర్ఓ బాపట్ల | | |
| 49 | 1. శ్రీ కోటేశ్వరరావ్ రాగాల ....రుణగ్రహీత, 2. శ్రీమతి అనవాయమ్మ రాగాల ...సహ-రుణగ్రహీత, నివాసం: 2-129, బొడ్డురాజ్ సెంటర్ దగ్గర, కనమర్లపూడి, సావల్యాపురం, ఆంధ్రప్రదేశ్ - 522646. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000714. రూ. 12,00,000/-. | 05-09-2025 | 11/09/2025 & 07/09/2025 నాటికి రూ. 11,92,683/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా - నరసరావుపేట ఆర్.డి.- వినుకొండ ఎస్.డి. - శావల్యాపురం మండలం - కనమర్లపూడి గ్రామ పంచాయతీ పరిధి - కనమర్లపూడి గ్రామము, డి.నెం. 188 - విస్తీర్ణం 320.28 చ॥గు॥లు - అసెస్మెంట్ నెం. 283 - డోర్ నెం. 2-83 - ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బోడేపూడి కొండలు ఇల్లు, దక్షిణం: పుట్ట సురేష్ యొక్క ఎసిసి షెడ్, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: నయినీడి సుభాన్ రావు స్థలం. | | |
| 50 | 1. శ్రీ కొండవటి గంగయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి కొండవటి మావూలమ్మ ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 6-15, గోపాలపురం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534316. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/RJDR/A000000373. రూ. 6,50,000/-. | 05-09-2025 | 09/09/2025 & 07/09/2025 నాటికి రూ. 6,62,771/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్, గోపాలపురం మండలం, గోపాలపురం గ్రామ పంచాయతీ, గోపాలపురం, ఆర్.ఎస్. నెం. 440/1 స్థలం మరియు ఆర్‌సిసి టెర్రస్ ఇల్లు (ప్లింత్ 380 చ॥అ॥లు) 178 చ॥గు॥ల విస్తీర్ణం, డోర్ నెం. 6-12 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పాతకాకుల సత్తెయ్య ఇంటి స్థలం, దక్షిణం: చింతలపూడి నాగూర్ ఇంటి స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: కొడవటి శ్రీను ఇంటి స్థలం. | | |
| 51 | 1. శ్రీ కిరణ్ గెర ....రుణగ్రహీత, 2. శ్రీమతి సుకన్య గెర ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 5-130/సి, ఉప్పలపాడు, పెదనందిపాడు మం॥, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522616. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000758. రూ. 6,00,000/-. | 05-09-2025 | 15/09/2025 & 08/09/2025 నాటికి రూ. 5,97,444/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, నరసరావుపేట, పెదనందిపాడు మం॥, ఉప్పలపాడు గ్రామకంఠం మరియు గ్రామపంచాయతీలోని ఉప్పలపాడు గ్రా॥, డి.నెం. 3-24 వద్ద 72.6 చ॥గు॥లు లేదా 60.69 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో సరిహద్దు నెం. 29/4, అసెస్మెంట్ నెం. 437, 445 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: గెర కుమార్ బాబు ఆస్తి, పడమర: కొరివి విజేంద్ర రావ్ మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: రోడ్డు. | | |
| 52 | 1. శ్రీ కనక రాజు ఉల్లి ....రుణగ్రహీత, 2. శ్రీమతి కొటేశ్వరమ్మ ఉల్లి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 6-397ఎ, శ్రీలంక కాలనీ, ఉయ్యూరు, అర్బన్, ఆంధ్రప్రదేశ్ - 521165. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A000000763. రూ. 7,51,000/-. | 05-09-2025 | 18/09/2025 & 08/09/2025 నాటికి రూ. 7,43,396/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కృష్ణ జిల్లా, వుయ్యూరు సబ్ జిల్లా, వుయ్యూరు మం॥, శ్రీ లంక కాలనీ, వుయ్యూరు గ్రా॥లోని ఆర్.ఎస్ నెం. 707/12లో 72 చ॥గు॥ల స్థలం విస్తీర్ణములోని గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోవడ దేవమణి స్థలం, ఇల్లు, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: చౌరగుడి రాజేష్ స్థలం. | | |
| 53 | 1. శ్రీ జూపూడి రాకేష్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి జూపూడి వాగమణి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 10-15-1, కార్లపాలెం, మెయిన్ రోడ్, కార్లపాలెం, ఆంధ్రప్రదేశ్ - 522111. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000588. రూ. 6,30,000/-. | 05-09-2025 | 11/09/2025 & 07/09/2025 నాటికి రూ. 6,16,134/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం ఉప జిల్లా, కర్లపాలెం మండలం, యాజిలి గ్రామ పంచాయతీ, యాజిలి గ్రామము, 216.7 చ॥గు॥లు లేదా 1950.5 చ॥అ॥ల స్థలం విస్తీర్ణములో ఆర్‌సిసి దాబా ఇంటి స్తంభంతో పాటు 285 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 235 చ॥అ॥ల ఎసిసి ప్లింత్ ఏరియా గల డి.నెం. 776-10, డోర్ నెం. 10-15-1, అసెస్మెంట్ నెం. 175, యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బోలిమెరా సామ్సోను స్థలం 46 అడుగులు, దక్షిణం: గెరా సుబ్బారావు స్థలం 43 అడుగులు, పడమర: బోలిమెరా ఇస్సాకు ఇటిసి జాయింట్ బాటా 48 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజార్ 40 అడుగులు. | | |

మిగతాది తరువాయి పేజీలో

ముందు పేజీకి కొనసాగింపు

HINDUJA HOUSING FINANCE

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఎఎన్/రుణ మొత్తం | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 54 | 1. శ్రీ జీవరత్నం కత్తి ...రుణగ్రహీత 2. శ్రీమతి వనజ కత్తి ...సహ రుణగ్రహీత నివాసం: డి.నెం. 7-79, గరుడాచలపాలెం, బాప్టిస్ట్ చర్చ్ రోడ్ దగ్గర, గుంటూరు, ఆం.ప్ర.- 522438. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000374. రూ.8,95,000/- | 05-09-2025 | 11-09-2025 Rs. 8,25,487/- 07-09-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- గుంటూరు జిల్లా, నరసరావుపేట (ఆర్.డి.), సత్తెనపల్లి ఉప జిల్లా, ఫిరంగిపురం మండలం, తక్కెళ్లపాడు శివారు, గరుడాచలపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం, తక్కెళ్లపాడు గ్రామం, డి.నెం. 317, డోర్ నెం. 7-79, 98 చ.గ.ల స్థలం, 700 చ.అ.ల ఆర్.సి.సి. యావదాస్తి. సరిహద్దు: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: పంచాయతీ బజార్, పశ్చిమం: మీసాల మార్కు స్థలం, ఉత్తరం: కత్తి చిన్నయ్య ఇల్లు | | |
| 55 | 1. శ్రీ జగదీష్ తడివిట్ల ...రుణగ్రహీత 2. శ్రీమతి వాగ్దేవి దివ్య తడివిట్ల ...సహ-రుణగ్రహీత నివాసం: డి.నెం. 32-134/ఎ, జక్రయ్య హోటల్, అశోక్ నగర్, నందిగామ, కృష్ణా, విజయవాడ-521185. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000264. రూ. 26,00,000/- | 05-09-2025 | 11-09-2025 Rs. 25,92,794/- 08-09-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- అన్ని అనుభోగ హక్కులతో పాటు గుంటూరు జిల్లా, తాడేపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డోర్ నెం. 13-150, 13-15-/1లో ఉన్న ఆర్.ఎస్.నెం. 72, బ్లాక్ నెం. 13, అస్సెస్‌మెంట్ నెం. 1143008363 లోని 184.0 చ.గ.లు లేదా 153.84 చ.మీ.ల స్థలం మరియు అందులో ఆర్.సి.సి. డాబా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొంతవరకు 12.0 అడుగుల వెడల్పు ప్యాసేజ్ మరియు కొంతవరకు మేద్రగుత్తి రాములు దాసు, దక్షిణం: కావటి సరోజిని ఆస్తి - 46.9 అడుగులు, పశ్చిమం: కావటి దుర్గమ్మ ఆస్తి - 35.6 అడుగులు, ఉత్తరం: ఇతర ఆస్తి - 46.9 అడుగులు. | | |
| 56 | 1. శ్రీ హేమంత్ పాకలపాటి ...రుణగ్రహీత 2. శ్రీమతి పద్మ పాకలపాటి ...సహ-రుణగ్రహీత నివాసం: డి.నెం. 2-07/ఎ, గరికపాటి, గరికపాడు, గుంటూరు, ఆం.ప్ర.- 522108. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000774. రూ. 17,00,000/- | 05-09-2025 | 15-09-2025 Rs. 16,08,273/- 08-09-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- అన్ని అనుభోగ హక్కులతో పాటు గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రార్, గరికపాడు గ్రామ పంచాయతీ, బండారుపల్లి గ్రామం, డోర్ నెం. 2-7/ఎ లో ఉన్న డి.నెం. 868, అస్సెస్‌మెంట్ నెం.12లో 758.04 చ.గ.లు లేదా 633.76 చ.మీ.ల స్థలం మరియు అందులో ఆర్‌సిసి భవనము మరియు ఎసిసి షీట్ షెడ్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు- 81.0 అడుగులు, దక్షిణం: సింగు మధు ఆస్తి- 84.6 అడుగులు, పశ్చిమం: తుమటి బాబు రావు ఆస్తి- 80.0 అడుగులు, ఉత్తరం: ముప్పా శ్రీనివాసరావు ఆస్తి- 85.0 అడుగులు. | | |
| 57 | 1. శ్రీ ఫక్రుద్దీన్ అల్ అహ్మద్ మొహమ్మద్ ...రుణగ్రహీత 2. శ్రీమతి పర్వీన్ షేక్ ...సహ-రుణగ్రహీత నివాసం: డి.నెం. 22/2-1, పిట్వలివానిపాలెం, చందోల్, ఆం.ప్ర.-522311. రుణ దరఖాస్తు నం. AP/GNT/CHRL/A000000299. రూ. 15,00,000/- | 05-09-2025 | 11-09-2025 Rs. 14,88,020/- 07-09-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం ఉప జిల్లా, పిట్టలవానిపాలెం మండలం, చందోల్ గ్రామ పంచాయతీ ప్రాంతం, చందోల్ గ్రామం, డి.నెం. 277/5లో, డోర్ నెం. 3-144/ఎతో పాటు 193.6 చ.గ.ల స్థలం, అసెస్‌మెంట్ నెం. 2423 గ్రౌండ్ ఫ్లోర్ 770 చ.అ.లు & మొదటి అంతస్తు 770 చ.అ.ల ఆర్‌సిసి ఇల్లు మరియు రెండవ అంతస్తు 770 చ.అ.లు చ.అ.ల ఆర్‌సిసి ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మహమ్మద్ మోహినుద్దీన్ సైట్, దక్షిణం: జాయింట్ బాటా, పశ్చిమం: మొహమ్మద్ నాసర్ హుస్సేన్ సైట్, ఉత్తరం: షేక్ అమానుల్లా ఇతరుల స్థలం | | |
| 58 | 1. శ్రీ బాజీ షేక్ ...రుణగ్రహీత 2. శ్రీమతి కరీం బీ షేక్ ...సహ-రుణగ్రహీత నివాసం: డి.నెం. 12-87, బి.సి. కాలనీ వత్సవాయి, జగ్గయ్యపేట్, ఆం.ప్ర.- 521402. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A000000747. రూ. 7,70,000/- | 05-09-2025 | 18-09-2025 Rs. 7,47,835/- 08-09-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- ఆంధ్ర ప్రదేశ్-52, కృష్ణా (జి), వత్సవీ (మం), వత్సవాయి (పిఓ), 306 చ.అ.లు మరియు సర్వే నెం: 140/1బి, ఇంటి నెం. 58, అస్సెస్‌మెంట్ నం: 2095లో ఉన్న 290.4 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి యావదాస్తి మరియు దారి హక్కులు మరియు వాటికి సంబంధించిన అన్ని అనుబంధాలు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: కురుగుంట్ల చిన్నప రెడ్డి, పెద్దప్ప రెడ్డి స్థలం ETC, ఉత్తరం: షేక్ ఉద్దండు సాహెబ్ & షేక్ సైదా ఇల్లు దక్షిణం: షేక్ నాగుల్ మీరా ఖాళీ స్థలం (ఇది రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 2177/2021 షెడ్యూల్‌లో పూర్తిగా వివరించబడింది) | | |
| 59 | 1. శ్రీ అంకమ్మరావు గోరంట్ల ...రుణగ్రహీత 2. శ్రీ వెంకట రత్నం గోరంట్ల ...సహ రుణగ్రహీత నివాసం: డి.నెం. 3-46, బండ్ల బజార్, అంకమ్మ తల్లి దేవాలయం దగ్గర, యాదవ రాజు దేవర్లు దగ్గర, నాదెండ్ల, గుంటూరు, ఆం.ప్ర.- 522234. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000483. రూ. 5,10,000/- | 05-09-2025 | 11-09-2025 Rs. 4,84,790/- 07-09-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- అన్ని అనుభోగ హక్కులతో పాటు పల్నాడు జిల్లా, నర్సరావుపేట రిజిస్టర్డ్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, నాదెండ్ల మండలం, నాదెండ్ల గ్రామం, నాదెండ్ల గ్రామ పంచాయతీ ఏరియా, డి.నెం. 613/1లో ఉన్న డోర్ నెం. 3-45, అస్సెస్‌మెంట్ నెం. 443లో 123.29 చ.గ.లు లేదా 103.07 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఆర్‌సిసి భవనముతో పాటు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కుమ్మరి సాంబశివరావు మరియు ఇతరులకు చెందిన ప్రహరీ గోడ- 27 అడుగులు, దక్షిణం: 6.9 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం కొంత వరకు మరియు రాగినేడి పెద్దయమలయ్య- 41 అడుగులు, పశ్చిమం: గోరంట్ల వెంకటేశ్వర్లుకు చెందిన ప్రహరీ గోడ- 26'8", ఉత్తరం: గోరంట్ల శివ గోపికి చెందిన ఆస్తి- 41.5 అడుగులు. | | |
| 60 | 1. శ్రీమతి విజయ కుమారి జామ (మరణించినారు) ...రుణగ్రహీత 2. శ్రీ ఆనందరావు జామ ...1వ సహ-రుణగ్రహీత 3. శ్రీమతి అనూష జామ ...2వ సహ-రుణగ్రహీత 4. జామ శిరీష (మరణించినారు) చట్టబద్ధ వారసులు, డి.నెం.3-143, నవాబ్‌పేట, పెనుగంచిప్రోలు, అర్బన్, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్- 521185. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A000000735. రూ.8,50,000/- | 06-01-2025 | 29/08/2025 28/08/2025 నాటికి రూ.9,41,134/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- ఎన్.టి.ఆర్. జిల్లా, నందిగామ ఉప జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, నవపేట గ్రామ పంచాయతీ ప్రాంతం, నవపేట గ్రామం, సర్వే నెం. 397/1లో, 314.6 చ.గ.ల స్థలం మరియు ఆర్.సి.సి. డాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: వేమవరపు నాగ రాణి ఇల్లు, పశ్చిమం: బజార్, ఉత్తరం: మార్గం, గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ LAN లో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ రీకాల్ చేయబడినవి" | | |
| 61 | 1. శ్రీమతి అంజమ్మ గడిపూడి (మరణించినారు) ...రుణగ్రహీత 2. శ్రీ నరసింహారావు గడిపూడి, ...సహ రుణగ్రహీత 3. శ్రీమతి గడిపూడి రమా దేవి ...చట్టబద్ధమైన వారసురాలు 4. శ్రీమతి గడిపూడి అశోక్ కుమార్ 5. శ్రీ గడిపూడి లక్ష్మణ్ రావు చట్టబద్ధమైన వారసుడు, నివాసం: డి.నెం. 8-86, వడ్లముడివారి పాలెం, మెయిన్ రోడ్, రొంపిచెర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522617. రుణ దరఖాస్తు నం. AP/GNT/GNTR/A000000216. రూ. 10,00,000/- | 05-04-2025 | 29/08/2025 28/08/2025 నాటికి రూ.9,02,602/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- పల్నాడు జిల్లా, నరసరావుపేట జిల్లా, నరసరావుపేట ఉప జిల్లా, రొంపిచర్ల మండలం, రొంపిచర్లసివారు, వడ్లముడివారిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం, రొంపిచర్ల గ్రామం, డి.నెం. 461, డోర్ నెం. 8-86, అస్సెస్‌మెంట్ నెం. 639, 258.33 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి డాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆస్తి నాదెండ్ల రామయ్యకు చెందినది- 25', దక్షిణం: ఆస్తి వడ్లముడి శ్రీనివాసరావు మరియు నాదెండ్ల శివయ్యకు చెందినది - 93', పశ్చిమం: రోడ్డు- 25', ఉత్తరం: ఆస్తి నాదెండ్ల చిన మల్లయ్యకు చెందినది- 93'. పైన పేర్కొన్న సరిహద్దులలో 258.33 చ.గ.ల విస్తీర్ణం లేదా 215.96 చ.మీ.ల విస్తీర్ణముతో ఆర్‌సిసి డాబా ఇల్లు ఉన్నది. | | |
| 62 | 1. శ్రీ ప్రకాష్ బాబు కూచిపూడి, (మరణించినారు) ...రుణగ్రహీత 2. శ్రీమతి విజయలక్ష్మి కూచిపూడి, ...సహ-రుణగ్రహీత 3. కూచిపూడి సహస్ర (మైనర్), ప్రతినిధిగా సహజ సంరక్షకులు ఆమె తల్లి శ్రీమతి విజయలక్ష్మి కూచిపూడి ...న్యాయబద్ధమైన వారసురాలు 4. కూచిపూడి సందీప్ (మైనర్), ప్రతినిధిగా సహజ సంరక్షకులు ఆమె తల్లి శ్రీమతి విజయలక్ష్మి కూచిపూడి ...న్యాయబద్ధమైన వారసురాలు అందరి నివాసం: డోర్ నెం. 1-69/2, కూచిపూడి, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522313. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000077. రూ.8,50,000/- | 06-08-2024 | 29/08/2024 28/08/2025 నాటికి రూ.8,65,485/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- ఎస్.ఆర్.ఓ. తెనాలి పరిధిలోని గుంటూరు జిల్లా, అమృతలూరు మండలం, కూచిపూడి గ్రామం, గ్రామ పంచాయతీ వద్ద ఉన్న డి.నెం. 399లో పాత డోర్ నెం. 1-70 గల భూమి 89.27 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనం మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కె. రవికి చెందిన ఆస్తి, దక్షిణం: కె. దావీదుకి చెందిన స్థలం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: కె. దావీదుకి చెందిన స్థలం. | | |
| 63 | 1. శ్రీ ముసల సాంబశివ రావు (మరణించినారు) ...రుణగ్రహీత 2. శ్రీమతి ముసల అరౌణకుమారి, ...సహ-రుణగ్రహీత 3. ముసల గిరి దుర్గేష్ ...చట్టపరమైన వారసుడు 4. ముసల హేమంత్ ...చట్టబద్ధమైన వారసుడు నివాసం: డోర్ నెం. 12-7-90/1, గణేశ్వరరావు వీధి, కొత్తపేట, గుంటూరు జిల్లా-522001. రుణ దరఖాస్తు నం. AP/GNT/GNTR/A000000663. రూ.15,00,000/- | 05-03-2025 | 29/08/2025 28/08/2025 నాటికి రూ.16,10,752/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- గుంటూరు (ఆర్.డి), గుంటూరు (ఎస్.డి), గుంటూరు జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, కొత్తపేట, గణేశ్వరరోపేట వీధి, టి.ఎస్.నెం. 92, గుంటూరు మునిసిపల్ పాత వార్డు నంబర్ 5, కొత్త వార్డు నంబర్. 10, రెవెన్యూ వార్డ్ నం. 21, బ్లాక్ నం. 4, డోర్ నం. 12-7-90/1, అస్సెస్‌మెంట్ నం. 1021056940, 93 చ.గ.లు లేదా 400 చ.అ.ల స్థలం మరియు ఆర్‌సిసి డాబా ఇల్లు. సరిహద్దులు: తూర్పు: బొందలపాటి రామకృష్ణారావు ఆస్తి, దక్షిణం: షేక్ సుభానీ ఆస్తి, పశ్చిమం: అప్పురి విజయ ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్ | | |
| 64 | 1. శ్రీ అప్పారావు పిల్లి (మరణించినారు) ...రుణగ్రహీత 2. శ్రీమతి రామలక్ష్మి పిల్లి ...సహ-రుణగ్రహీత 3. పిల్లి కావమ్మ (మైనర్), ప్రతినిధిగా సహజ సంరక్షకులు ఆమె తల్లి అనగా పిల్లా రామలక్ష్మి ...చట్టబద్ధమైన వారసులు, 4. పిల్లి రేణుక (మైనర్) ప్రతినిధిగా సహజ సంరక్షకులు ఆమె తల్లి అనగా పిల్లా రామలక్ష్మి ...చట్టబద్ధమైన వారసులు, నివాసం: డి.నెం. 4-397 ఎస్.నెం. 157, వై వెంకయ్యపాలెం, జిల్లుడిపూడి పోస్ట్ నాతవరం మండలం, రూరల్ అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్- 531117. రుణ దరఖాస్తు నెం. AP/VKP/ANAK/A000000145. రూ.6,00,000/- | 05-03-2025 | 29/08/2025 28/08/2025 నాటికి రూ.6,64,282/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- అనకాపల్లె జిల్లా, కోటవురట్ల ఎస్ఆర్ఓ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, జిల్లెడిపూడి రెవెన్యూ మరియు నాతవరం మండలం, వై వెంకయ్యపాలెం గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 157 ద్వారా కవర్ చేయబడి ఉండి డోర్ నెం. 4-397, అస్సెస్‌మెంట్ నెం. 397 గల గ్రౌండ్ ఫ్లోర్‌లో 625 చ.అ.ల విస్తీర్ణము గల కట్టుబడి ప్రదేశముతో ఆర్‌సిసి నివాస భవనము కలిగిన 211.3 చ.గ.లు లేదా 176.64 చ.మీ.ల విస్తీర్ణము గల సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బసనబోయిన చిట్టిబాబు ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, పశ్చిమం: ధరా సుబ్బారావు ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఖండేపల్లి శ్యామ్ ప్రసాద్ ఖాళీ స్థలం. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించడమైనది, లేకుంటే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం పైన తెలిపిన తేదీ గల సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 09.10.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

**వివిధ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం**

**రూ.87,520 కోట్లు**

**పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్**



**అమరావతి, అక్టోబర్8(నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన 11వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్‌కు ఆమోదించింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటును అతి పెద్ద ఘటనగా ఎస్ఐపీబీ భావిస్తోంది. మూడు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోనున్నారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి 11వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్‌కు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎఫ్‌డీఐ రాలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అతిపెద్ద ఫారెన్ ఇన్వెస్ట్‌మెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అభినందనలు తెలియజేశారు. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ. 7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని ద్వారా 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 3గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా బాధ్యతను ప్రత్యేక అధికారులు తీసుకోనున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు జరిగిన ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## జగన్ అనకాపల్లి జిల్లా పర్యటన

**షరతులతో కూడిన అనుమతులు**

**ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్న కమిషనర్**



**విశాఖపట్నం, అక్టోబర్8(నినాదం):** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రోడ్ షోకు అనుమతి లభించింది. జగన్ రోడ్డు మార్గాన మాకవరపాలెం మెడికల్ కాలేజీ పర్యటనకు షరతులతో కూడిన అనుమతి వచ్చింది. విమానాశ్రయం నుంచి ఎన్ఏడీ, పెందుర్తి, సరిపల్లి మీదుగా జాతీయ రహదారి గుండా, అనకాపల్లి, తాళ్లపాలెం మీదుగా, మాకవరపాలెంకి పోలీసులు అనుమతి ఇచ్చారు. రూట్ మళ్లింపు, జన సమీకరణ, సభలు సమావేశాలు ర్యాలీలకు అనుమతి లేదని విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి, అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. జగన్‌మోహన్ రెడ్డి వాహన శ్రేణిలో 10 వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు పాటించడంలో విఫలమైతే వెంటనే అనుమతిని రద్దు చేయడం, సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏదైనా గాయం, ప్రాణ నష్టం, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తికి జరిగే నష్టానికి నిర్వాహకులు వ్యక్తిగతంగా, పరోక్షంగా బాధ్యత వహించాలని విశాఖ నగర్ పోలీస్ కమిషనర్, అనకాపల్లి ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## 21మందితో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ కమిటీ



**అమరావతి, అక్టోబర్8(నినాదం):** అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అభివృద్ధి కోసం 21 మందితో సలహా కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కమిటీ ఛైర్మన్‌గా నీతి ఆయోగ్ సభ్యులు వీకే సారస్వత్, కో-ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, కమిటీ సభ్య కార్యదర్శిగా ఎస్ఆర్ఎం గ్రూప్ డైరెక్టర్ నారాయణరావు నియమితులయ్యారు. వీరితో పాటు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, హైడ్రోజన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఆర్కే మల్హోత్రా, జాతీయ స్థాయిలో పేరొందిన వివిధ సంస్థల ప్రతినిధులను సభ్యులుగా నియమించారు. జులై 18, 19వ తేదీల్లో అమరావతిలో జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ తీర్మానాల మేరకు కమిటీని నియమించారు. హైడ్రోజన్, దాని ఉత్పత్తుల ప్రమోషన్ కోసం సలహా కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది.

## అందుబాటులోకి టిటిడి క్యాలెండర్లు, డైరీలు

**ఎంపిక చేసిన ప్రాంతాల్లో అమ్మకాలు**

**తిరుమల, అక్టోబర్8(నినాదం):** తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో, తితిదే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే తెలిపింది. తిరుమల, తిరుపతిలోని దేవస్థానం పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న సేల్స్ కౌంటర్, శ్రీ గోవిందరాజ స్వామి ఆలయం సమీపంలోని ధ్యాన మందిరం, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాలు, తిరుచానూరు లో ఉన్న తితిదే పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ శ్రీవారి ఆలయాల్లో, బెంగళూరు, ఢిల్లీ, ముంబయి, వేలూరు, రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని తితిదే కల్యాణ మండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే వెల్లడించింది. దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి తపాలా శాఖ ద్వారా డైరీలు, క్యాలెండర్లను పొందే సౌలభ్యం గతంలో మాదిరిగానే కొనసాగుతుందని తితిదే పేర్కొంది.

# బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

**మంటల్లో ఆరుగురు దుర్మరణం**

**పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**



**కోనసీమ, అక్టోబర్8(నినాదం):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నామన్నారు. బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

# పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

**బాధితులకు అండగా ఉంటామని ప్రకటన**



**అమరావతి, అక్టోబర్8(నినాదం):** కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణ సంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీసిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఘటనలో పలువురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక అధికారులతో మాట్లాడి బాధితులకు అందిస్తున్న సహాయ చర్యలను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బాణసంచా తయారీ సమయంలో భద్రతా నిబంధనల అమలుపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

# జగన్ వీకెండ్ పాలిటిక్స్

**నిబంధనలు ఉల్లంఘిస్తే మక్కెలు విరగ్గొడతాం**

**మాకవనరపాలెం పర్యటపై గంటా విమర్శలు**




**విశాఖపట్నం, అక్టోబర్8(నినాదం):** వైకాపా అధ్యక్షుడు జగన్ వారాంతపు రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. పర్యటనల పేరుతో హడావుడి చేయాలనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా పాలనలో తమ ఇళ్లకు తాళాలు వేసి అడ్డుకున్నారన్నారు. జగన్ పరామర్శలకు మా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సత్తెనపల్లి, గుంటూరు మిర్చియార్డు, రాప్తాడు, నెల్లూరు పర్యటనకు పోలీసులు అనుమతి ఇచ్చారు. విశాఖలో పరిశ్రమల అభివృద్ధిని అడ్డుకునేందుకే వైకాపా కుట్ర రాజకీయాలు చేస్తోంది. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో జగన్ పర్యటనకు భారీగా జన సమీకరణ చేయాలని ఆ పార్టీ నేతలు కుట్ర చేశారు. విశాఖలో గురువారం మహిళల ప్రపంచకప్ మ్యాచ్ జరుగుతోంది. వైకాపా నాయకులు ఇష్టానుసారం చేస్తామంటే చూస్తూ ఊరుకోం అని గంటా శ్రీనివాసరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ పర్యటనపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గురువారం జగన్ విశాఖకు వచ్చి నర్సీపట్నం మెడికల్ కాలేజ్‌కు వెళ్తామని అంటున్నారని.. ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం వరకు 63 కిలో మీటర్లు రోడ్ షో వేయాలని వైసీపీ ప్లాన్ చేసిందన్నారు. చాలా దూరం కాబట్టి హెలికాప్టర్‌లో వెళ్ళమని పోలీసులు చెప్పారని తెలిపారు. వైసీపీ హయాంలో పాలన ఎలా జరిగిందో అందరికీ తెలిసిందే అని చెప్పుకొచ్చారు. ఎయిర్ పోర్ట్‌లో ఆనాడు చంద్రబాబును అడ్డుకున్నారని.. పవన్ కళ్యాణ్‌ను అడ్డుకున్నట్లు తాము చేయగలమన్నారు. కానీ అలా చేయమని.. జగన్ పర్యటనకు అనుమతులు ఇచ్చామన్నారు. గతంలో కూడా ఏపీలో చాలా చోట్ల జగన్ పర్యటనకు అనుమతి ఇచ్చామని.. ఎలాంటి సంఘటనలు జరిగాయో అందరికీ తెలుసని మాజీ మంత్రి అన్నారు. జగన్ తన పర్యటనలో లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బందులు కలిగించారని విమర్శించారు. విశాఖలో మహిళల క్రికెట్ మ్యాచ్ ఉందని... ఇటువంటి సమయంలో జగన్ వస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలు కట్టాలని అనుకున్నారని తెలిపారు. నర్సీపట్నం మెడికల్ కాలేజ్ పునాది స్థాయిలో ఉంటే.. వైసీపీ కార్యాలయాలు మాత్రం మహారాజ ప్యాలెస్‌లా కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రుషికొండలో ప్రజా ధనంతో ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. జగన్ కల్తీ మద్యం కోసం మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని దుయ్యబట్టారు. తమిళనాడులో విజయ్ కార్యక్రమంలో 40 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. గుడివాడ అమర్నాథ్ అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరు అడ్డుకుంటారో చూస్తామంటే.. మక్కెలు ఇరగ కొడతామని మాజీ మంత్రి హెచ్చరించారు. ట్టానికి ఎవరూ అతీతులు కారని.. నిబంధన ఉల్లంఘిస్తే చట్టం తన పని చేసుకుపోతుందన్నారు. జగన్ వి వీకెండ్ రాజకీయాలని విమర్శించారు. దేని కోసం కోటి మందితో సంతకాలు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం కాదన్నారు. జగన్‌కు అక్కడికి వెళ్లడానికి సిగ్గు ఉండాలని విమర్శించారు. హద్దు మీరితే... తోక ఎలా కట్ చేయాలో చంద్రబాబుకు తెలుసన్నారు. ఇటీవల పెద్దిపాలెంలో ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు అత్యంత రహస్యంగా మీటింగ్ పెట్టారని.. అంత రహస్యంగా సమావేశాన్ని ఎందుకు పెట్టాల్సి వచ్చిందో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

# 16న ప్రధాని మోడీ శ్రీశైలం పర్యటన

**మంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

**ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశం**

**అమరావతి, అక్టోబర్8(నినాదం):** ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రులకు సిఎం చంద్రబాబు సూచించారు. విశాఖను మించిన స్థాయిలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ నెల 16న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రులు నారా లోకేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. కర్నూలు పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని పాల్గొననున్న ఈ సభను విజయవంతం చేయాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా వాతావరణ పరిస్థితులను చూసుకుని.. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రధాని సభకు వచ్చే సభికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని.. ఆహారం, తాగునీటి సౌకర్యం కల్పించాలని స్పష్టం చేశారు. సభకు వచ్చే అప్రోచ్ రోడ్లను పూర్తి చేయాలని.. పార్కింగ్ వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

# నేడు అనకాపల్లిలో జగన్ పర్యటన

**భారీగా ఏర్పాటు చేస్తున్న వైకాపా శ్రేణులు**



**విశాఖపట్నం, అక్టోబర్8(నినాదం):** మాజీ సీఎం వైఎస్ జగన్ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది.. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలిం చనున్నారు. తాజాగా జగన్ పర్యటన షెడ్యూల్ విడుదల చేశారు.. బుధవారం ఉదయం 9.20 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరుతారు. 9.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. 10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 11 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 11.30 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరుతారు.. 2 గంటలకు అనకాపల్లి జిల్లా మాకవరపాలెం చేరుకుంటారు.. అక్కడ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలిస్తారు.. మధ్యాహ్నం 2.45 తిరిగి అక్కడ నుంచి బయలుదేరుతారు.. 04.15 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 04.45 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 6 గంటలకు బెంగుళూరుకు చేరుకుంటారు.. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనకు షరతులతో కూడిన అనుమతి లభించింది. రూట్ మార్చి..18 కండీషన్లతో పోలీసులు అనుమతి ఇచ్చారు. పోలీసులు ప్రతిపాదించిన మార్గంలోనే జగన్ పర్యటన నిర్వహించేందుకు వైసీపీ నాయకత్వం అంగీకరించింది. ఈ అంశంపై మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులను జగన్మోహన్ రెడ్డి కలవకుండా చూసేందుకు పోలీసులు రూట్ మార్చారు. భద్రత, టూర్ ఏర్పాట్లపై పోలీసులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశాం. ఎయిర్ పోర్టు నుంచి మేం ప్రతిపాదించిన మార్గం కాకుండా ప్రత్యామ్నాయం మార్గంలో అనుమతి ఇస్తున్నట్టు చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన పర్మిషన్ ఎలా రావాలో.. ఎప్పుడు రావాలో మిమ్మల్ని మేం అడగలేదు. పోలీసులు తాజాగా ఇచ్చిన రూట్ మ్యాప్ ఆధారంగానే పర్యటన కొనసాగుతుంది.. స్టీల్ ప్లాంట్ కార్మికులు, నిర్వాసితులు మార్గ మధ్యలో జగన్మోహన్ రెడ్డిని కలవచ్చు.. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, బల్క్ డ్రగ్ పార్క్ సహా అన్ని సమస్యలపైన మా స్టాండ్ క్లియర్ గా ఉందని పేర్కొన్నారు.

## జగన్ పర్యటనకు ఇన్ని ఆంక్షలా

**18 కండిషన్లు పెట్టారన్న మాజీమంత్రి అమర్‌నాథ్**

**విశాఖపట్నం, అక్టోబర్8 (నినాదం):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన పోలీసులు ఇచ్చిన కొత్త రూట్‌ను తాము అంగీకరిస్తున్నామని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పర్యటనకు అనుమతి ఇస్తూనే 18 కండిషన్లు పెట్టారన్నారు. పోలీసులు ఇన్ని నిబంధనలు పెట్టడం సమంజసం కాదని... పునఃసమీక్షించుకోవాలని కోరుతున్నామని మాజీ మంత్రి తెలిపారు. గురువారం జగన్ పర్యటన ఎయిర్ పోర్టు నుంచి ఎన్ఏడి కొత్త రోడ్డు, గోపాల పట్నం, వేపగుంట, అనకాపల్లి మీదగా ప్రయాణిస్తారని... నర్సీపట్నం మెడికల్ కళాశాలకు వెళ్తారని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు తమ బాధను చెప్పుకోవడానికి ఎయిర్ పోర్టుకు కానీ మార్గం మధ్యలో ఎక్కడికైనా రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. పోలీసుల రూట్ మార్చినంత మాత్రాన వైసీపీ తన మాటను మార్చదని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని.. తమ స్టాండ్ మారలేదని గుడివాడ అమర్‌నాథ్ తేల్చిచెప్పారు. ప్రజా ఉద్యమంలో భాగంగానే నర్సీపట్నం మెడికల్ కళాశాలకు జగన్ వస్తున్నారని మాజీ మంత్రి విడదల రజనీ తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలన్నది జగన్ ఆలోచన అని అందుకే 17 కళాశాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో 5 కళాశాలలను ఆల్రెడీ ప్రారంభించామన్నారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించి 2023 సంవత్సంలో జీఓ నెంబర్ 39 ఇచ్చామని గుర్తుచేశారు.

## పాక్ నయవంచక విధానాలు !

ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శ నం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు చాబహార్‌ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్‌కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అందించవచ్చు. ఈ చర్యల ద్వారా పాకిస్తానన రక్షణ ఒప్పందాలను మెరుగు పరుచుకోవచ్చు. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుంది. భారత్‌తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ చర్యలు ఇరాన్‌కు కూడా ప్రమాదకరమే. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుంది. అమెరికా, పాక్ బంధంపై భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ట్రంప్ ఇప్పుడు భారత్‌ను ఇబ్బంది పెట్టే ఏ చర్యను కూడా వదలడం లేదు. నిజానికి పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించింది. బలూచిస్తాన్‌లో గ్వాదర్ పోర్టును నిర్మించింది. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్ పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కలిసి పస్నీ ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైంది. ఇది భారత్ ఇరాన్‌లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉంది. చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోంది. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదను అమెరికాకు తరలించవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్‌వేగా మారుతుంది. సెప్టెంబర్ 8న పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్స్‌తో 500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్‌మెంట్‌ను మిస్సోరీకి చెందిన జా స్ట్రాటజిక్ మెటల్స్‌కి ఎగుమతి చేసింది. అమెరికాను మచ్చిక చేసుకుని భారత్‌పై పగతీర్చుకోవడానికి పాక్ వెనకాడకపోవచ్చు. ఆ దేశ రక్షణమంత్రి, ఆర్మీ చీఫ్‌లు అడపాదడపా చేస్తున్న వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిందే.

ఎడిటోరియల్

# భారత్ నిర్ణయాలను శాసించలేం



**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలనే ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు.

## ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం

### రష్యా చమురు కొనుగోళ్లే భారత్ ఆర్థికాభివృద్ధికి కారణం కాదు

### ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ వెల్లడి

ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం అని గ్రీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది. మేం వారికి విక్రయించే దానికంటే.. భారత్ మాకు అమ్మేవే ఎక్కువ. అయితే, రష్యా చమురును కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌పై యుద్ధానికి పుతిన్‌కు న్యూఢిల్లీ వనరులను అందించినట్లవుతోంది. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చింది. అయితే, టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ఆ దేశం గొప్ప డీల్ చేసుకుంటోందని గ్రీర్ వెల్లడించారు. దీనిని బట్టి మెల్లగా వాస్తవాలను ట్రంప్ బృందం గుర్తిస్తోందని తెలుస్తోంది.

# అమెరికా వెళ్లేందుకు జంకు

### ట్రంప్ చర్యలతో చాలామంది వెనకడుగు తగ్గిన విద్యార్థి వీసాలా జారీ

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విద్యార్థి వీసాలపై విధించిన కఠిన ఆంక్షలతో.. వీసాల తగ్గుదలలో భారతీయ విద్యార్థులే అగ్రస్థానంలో ఉన్నట్లు నివేదిక తెలిపింది. బెదిరింపు విధానాలు, ఆంక్షల మధ్య అమెరికా వెళ్లేందుకు భారతీయ విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఈయేడు అమెరికా వెళ్లాలనుకున్న వారు తగ్గారు. ఆగస్టులో అమెరికా సుమారు ఐదోవం తు తక్కువ విద్యార్థి వీసాలు జారీ చేసిందని, దీంతో భారతీయ విద్యార్థుల సంఖ్య పడిపో యిందని ఇంటర్నేషనల్ ట్రేడ్అడ్మినిస్ట్రేషన్ విడు దల చేసిన నివేదికలో పేర్కొంది. అమెరికా యూనివర్శిటీల్లో విద్యాసం వత్సర ప్రారంభనెల అయిన ఆగస్టులో 3,13,138 విద్యార్థి వీసాలను జారీ చేసింది. ఇది2024 ఆగస్టుతో పోలిస్తే 19.1 శాతం తగ్గినట్లు వెల్లడించింది. గతేడాది అమెరికాకు వెళ్లిన విద్యార్థుల్లో భారతీయ విద్యార్థులు అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది కన్నా 44.5శాతం తక్కువ విద్యార్థి వీసాలు జారీ అయ్యాయి. అదే సమయంలో చైనా విద్యార్థులకు 84,647 వీసా లను జారీ చేసింది. ఇది



భారతీయ విద్యార్థులకు జారీ చేసిన వీసా సంఖ్య కన్నా రెట్టింపు కంటే ఎక్కుగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అయితే ఈనివేదిక అమెరికాలో విద్య నభ్యసిస్తున్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను ప్రతిబింబిం చదు. వీరిలో చాలా మది గతంలో జారీ చేసిన వీసాలపైనే నివసిస్తున్నారు. తాజా గణాంకాలు అనేక ముస్లిం దేశాల నుండి విద్యార్థి వీసాలలో గణనీయ మైన తగ్గుదల నమోదైనట్లు నివేదిక తెలిపింది. ఇరాన్ నుండి ప్రవేశాలు 86శాతం తగ్గాయి.

అమెరికా అధ్యక్షు నిగా రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ట్రంప్ శరణార్థులు, వీసాల జారీపై ఆంక్షలు విధించారు. జూన్‌లో విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో విద్యార్థి వీసాల ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించాలని రాయబార కార్యాలయాలకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఐటి నిపుణుల కోసం జారీ చేసే హెచ్1బి వీసాల రుసుమును కూడా ట్రంప్ భారీగా పెంచారు. ఈక్రమంలో అమెఇరాకా అంత సులువు కాదన్న భావనలో భారతీయ విద్యార్థులు ఉన్నారు.

## కాలిఫోర్నియాలో దీపవాళి సెలవు ప్రకటన చేసిన గవర్నర్

**శానిఫ్రాన్సిస్కో:** భారత్‌లో జరిగే అతిముఖ్యమైన పండగల్లో దీపావళికి ప్రత్యేకత ఉంది. దీపావళి మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ప్రాచుర్యం పొందింది. అగ్రరాజ్యం అమెరికాలోనూ దీన్ని ఘనంగా నిర్వహిస్తారు. తాజాగా కాలిఫోర్నియా ఈ పండగను అధికారిక సెలవు రోజుగా ప్రకటించింది. కాలిఫోర్నియా గవర్నర్ న్యూసమ్ ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పండగను అమెరికాలో సెలవు రోజుగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓబిల్లు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దాన్ని కాలిఫోర్నియా స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది. అసెంబ్లీ సభ్యుడు ఆష్ కల్రా ప్రవేశపెట్టిన బిల్లుపై తాను సంతకం చేశానని న్యూసమ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై గతంలో కల్రా మాట్లాడుతూ.. 'కాలిఫోర్నియాలో అత్యధికంగా భారతీయ అమెరికన్లు ఉన్నారు. ఈ పండుగ రోజును అధికారికంగా సెలవుగా ప్రకటిస్తే అది లక్షలాది మంది కాలిఫోర్నియా ప్రజల్లో సంతోషాలు నింపుతుంది. సద్భావన, శాంతి, ఉమ్మడి భావన అనే సందేశాలతో సమాజాన్ని ఈ పండగ ఒకచోట చేర్చుతుంది' అని ఆయన పేర్కొన్నారు. కాగా.. పెన్సిల్వేనియా, న్యూయార్క్‌లు ఇప్పటికే దీపావళికి అధికారికంగా ఇలాంటి గుర్తింపును ఇచ్చాయి. తాజాగా భారతీయ పర్వదినానికి ఈ రకమైన గుర్తింపు ఇచ్చిన మూడో రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. ఈ నిర్ణయంతో ఇక్కడి ఎన్నారైలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సాహిత్యమే శ్వాసగా నాలుగు దశాబ్దాల ప్రయాణం

మానవత్వం పరిమళిస్తేనే కదా మనిషి ' అన్న కవితా వాక్యం కవిఎన్వీ రఘువీర్ ప్రతాప్ సాహి త్యంలోని ఉత్కృష్ట లక్ష్యాన్ని సుస్పష్టం చేసింది. నాలుగు దశాబ్దాలుగా తెలుగు సాహిత్య రం గంలో సాహితీవేత్తగా, రచయితగా, ముఖ్యంగా గజల్, రూబాయిల కవిగా, వక్తగా, విశ్లేషకునిగా పేరొందిన ఆయన అంతర్లీన మంతా స్నేహమ యమైన ఆత్మీయాను బంధపు మానవతా కవితా ప్రపంచమే. కలంతో పాటు తన గళాన్ని కూడా యుగళంగా పరిమళిం పజేసి తన ప్రత్యేక ముద్ర ను రచనాలోకంలో పదిలపం చుకున్నారు. చిత్ర లేఖనం, రంగస్థల నటనలో కూడా ప్రాచుర్యం పొందిన ఆయన అటవీశాఖలో ప్రభుత్వ ఉద్యో గిగా విధులను నిర్వహించి ఉద్యోగ విరమణ చేశారు. సృజనాత్మక ప్రవృత్తితో ఎన్నో రచనలు చేసిన ఆయన దాదాపు 16 కు పైగా గ్రంథ ాలను ప్రచురించారు. పాఠకుల ఆదరణ పొం దిన రెక్కలు, నానీలు, మణిపూసలు వంటి మినీ కవితా ప్రక్రియలలో కూడా ఆయన విరివిగా రచనలు చేశారు. పలు భాషలలోకి ఆయన రచ నలు అనువాదమయ్యాయి. ఎన్నో సాహిత్య సదస్సులలో పత్ర సమర్పణ ప్రసంగాలు చేశా రు. విశ్వవిద్యాలయ స్థాయిలో ఆయన భిన్న ప్రక్రియలలో రచించిన రచనలపై పరిశోధన కూడా జరుగుతున్నది. షష్టిపూర్తి జరుపుకున్న ఆయన నిరంతర సాహిత్య కృషిని విశ్లేషిస్తూ 60 మంది ప్రసిద్ధ సాహితీవేత్తలు రాసిన విశ్లేషణా త్మక వ్యాసాలతో "మరువంపు పూల మట్టితీగ ' అన్న సంకలనం వెలువడింది. ఎన్నో విశిష్ట సాహిత్య పురస్కారాలు, గౌరవ సత్కారాలను ఆయన అనేక వేదికలపై అందుకున్నారు.

తాత్వికత, సామాజికత, మానవీయతతో కూడిన వైవిధ్యమైన రచనలు పాఠక లోకానికి అందించిన రఘువీర్ ప్రతాప్ రచనా భాష సరళంగా, శైలి నిరాడంబరంగా ఉంటుంది. నిండైన భావుకతతో రచనను విశిష్టంగా నిర్మించడంలో ఆయన నిపుణతను సాధించారు. జీవన వాస్తవాలను అర్థం చేసుకొని సమకాలీన జీవన సమాజాన్ని ఎక్సరే కళ్ళతో కవి వీక్షించారనడానికి ' దరిద్రానికి ఆకలి ఎక్కువే అన్నట్లు/ గతి లేని పథకాలెన్నుంటె ఏం లాభం?...'..



' పేదరికం రూపుమాపుతారట/ పేదల నణదొక్కారు చక్కగా ' అన్న వాక్యాలు నిదర్శనంగా కనిపిస్తాయి. బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం, దోపిడీలు లేని ఆరోగ్యకరమైన సమాజాన్ని కవిగా ఆయన ప్రగా ఢంగా ఆకాం క్షించారు. పర్యావరణ ప్రాధా న్యతను గురించి చెబుతూ ' సుఖ జీవనము కోరు కుంటే/ ఇంటింటా ఉండాలి తరువు' అన్నారు. అస్ప ష్టతకు ఎలాంటి తావు లేకుండా, సరళ వ్యక్తికరణతో అలవో కగా తనలోని భావాల్ని కవిత్వమయం చేయగలిగిన నిగూఢశక్తి ఈ కవిలో కనిపిస్తుంది.

వచన కవితలను భావచిత్రాలుగా భాసింపజేసి దృశ్య రమణీయంగా మలచడంలో రఘువీర్ ప్రతాప్ కు పక్కా ప్రణాళిక ఉందని ఆయన రచనలో పాటించిన ఆర్ద్రత,సాంద్రత,నవ్యత అన్న మూడు సూత్రాలను బట్టి తెలుస్తున్నది. పర్యావరణ దృక్పథం,రైతు జనపక్షపాతం, సామాజిక ప్రక్షాళన అన్న ఆకాంక్షలను కలిగిన కవిగా ఆయన నాలుగు దశాబ్దాల పాటు దూసుకుపోయే కవితా ప్రయాణమే చేశారు. సహనశీలత,స్నేహ స్వభావం, కలిగిన కవిగా సాహిత్య సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు పొందిన ఆయన పాలమూరు బిడ్డ. ఉద్యోగరీత్యా పలు ప్రాంతాల్లో పనిచేస్తూనే నిరంతర సాహిత్య రచన వ్యాసంగాన్ని విడవకుండా దీక్షతో కొనసాగించారు. ఉద్యోగ విరమ ణ దశలో కూడా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా అటవీ శాఖలో ఉద్యోగం చేస్తూనే ఎంతో ద్విగుణీకృతమైన ఉత్సాహంతో లెక్కకు మించిన పరిశోధనాత్మక, ప్రమాణాత్మక రచనలు చేశారు. 'మట్టిని ముద్దాడాలని ఉంది / ఊపిరి పోసిన ఈ భూమికి/ హృదయం అద్దాలని ఉంది / నడతను నేర్పిన ఈ నేలకు నమస్కరించాలని ఉంది' అన్న ఈ కవితా వాక్యాలు కవిలోని అనుభూతిమయమైన సమర్థతను, కృతజ్ఞతా భావాన్ని వెల్లడించాయి. 'రెక్కలు' ప్రక్రియలో ' ఒంటిపై/ వయసుందని /ఎగిరెగిరి పడకు/ పొద్దయినా సద్దుమణిగేదే' అన్న వాక్యాలు జీవన వాస్తవికతను ప్రతి ఒక్కరికి తెలిసేలా తేటతెల్లం చేసిన తీరు కనిపిస్తుంది. 'నానీల' కవిగా కూడా ఆయన ఎంతో పేరు పొందారు . ' మా వంటింటి/ పోపు డబ్బాల్లోనే ఉన్నాయి/ సజీవ ఆత్మీయ/ పరిమళాలు '... 'పాలమూరు/ ప్రజల కష్టాలెన్ని ?/ పిల్లలవంగ్రికున్న / ఊడలన్ని' వంటి నానీలు పాఠకులను నిశితంగా ఆలోచింపజేశాయి .

ఏ రచనకా రచనను ఒక ప్రత్యేకతగా తీర్చిదిద్దేందుకు శ్రమపడడాన్ని నైజంగా మార్చుకోవడం వల్ల చిరకాలం గుర్తుండి నిలిచిపోయే సాహిత్యాన్ని నాలుగు దశాబ్దాలుగా ఒక ప్రవాహంగా రఘువీర్ ప్రతాప్ అందిస్తున్నారు. తమ స్వగ్రామమైన కల్వకోలులో ఉన్న 'సత్య పీఠం' స్ఫూర్తితో 'ధర్మ నికేతనం సాహిత్య కళాపీఠం' అన్న సంస్థను స్థాపించి సాహిత్యకారులకు ప్రోత్సాహక పురస్కారాలు అందిస్తూ, సభలను నిర్వహిస్తూ, ఆధ్యాత్మిక, ఆరోగ్య, సామాజిక సేవా కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టారు. 'కనీస మానవీయ స్పందనే' అంతటా ఆయనకు కార్యసూత్రంగా మారి సృజనకార్య క్షేత్రానికి నడిపించడం గమనార్హం. కవితాంజలి, అమ్మం టే, అంతర్వాహిని, చిగురాశల ఊహలలో, నానీ ముత్యాలు, అపురూపం, అవ్యక్త, నిశ్శబ్ద లయ, అమృతధార, మహోన్నత వృక్షాలు, విశ్వ రహస్య విశేషము, గజల్ జ్యోత్స్న, కావ్య మధూలిక వంటి గ్రంథాలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయి. 'మదర్' అన్న ఆంగ్ల కవితా సంపుటిని కూడా వెలువరించారు.

' పంకజం పంకిలం అంటకనే ఎదుగుతుంది / నిస్వార్థం మనసుని ముట్టుకునే ఒదుగుతుంది / పేదవాని గుడిసైనా ఆకలే నెమరేస్తుంది / స్వధర్మం మానవతను హత్తుకునే పెరుగుతుంది ' అన్న ఉదాత్తమైన వాక్యాలు కవిగా ఆయనలోని ప్రజ్వలిత ప్రతిభను ప్రతిబింబించాయి. 'నడవలేని ఎద్దులెన్నుంటే ఏం లాభం / కురియలేని మబ్బులు లెన్నుంటే ఏం లాభం' అని నిలేస్తారు. 'గుడిసెలకైనా అదే గాలి / మేడలకైనా అదే గాలి ' అని ప్రకృతి పాటించే సమ మానవధర్మాన్ని ఎంతో స్పష్టంగా తెలిపారు.' 'ఊపిరయ్యే దేవతగా చెట్టు అంటే / ఉనికిని నిలిపే శ్వాసగా చెట్టంటే' అని మనిషి మనుగడకు మూలాధారమైన చెట్టును అభివర్ణించారు. ప్రతి పదాన్ని సున్నితంగా, సునిశితంగా పరిశీలించి మార్దవంగా, మధుర కోమలంగా, ఆలోచనాశీలంగా, మానవ జీవన తాత్విక కోణంగా మలచి అంతర్లీన భావాన్ని జతచేసి నిత్యనూతనంగా వ్యక్తీకరించే లక్షణమున్న రఘువీర్ ప్రతాప్ కవిత్వం పై అచంచల విశ్వాసం కలిగిన అరుదైన ఈతరం సాహిత్యకారుడు.

**( ఎన్వీ రఘువీర్ ప్రసాద్ అభినందన సంచిక 'యశోభూషణం 'ఆవిష్కరణ జరిగిన సందర్భంగా ఈ వ్యాసం,.)**

**డా. తిరునగరి శ్రీనివాస్**
**9441464764**



### భారత్‌తో యుద్ధ ప్రమాదం

# తొలగిపోలేదు

### అలాంటిది వస్తే ఈసారి మాదే పైచేయి

### పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**లాహోర్,అక్టోబర్8(నినాదం):** ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ..భారత్‌తో మళ్లీయుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. పాక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. 'భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగాహెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. పూర్తి సన్నద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.

## దండయాత్ర



పొద్దున్నే పట్టుజాలని జనం
అందరి దారి అదే దారి
అంబటాల్లకు అక్కడ హాజరు
ఇంట్లో వంటలు చేయనట్లు
ఇల్లాలు పొయ్యి వెలిగించనట్లు
ఏళ్ల తరబడి తిననట్లు
బారులు తీరిన జనాలు
పళ్ళెం కోసం పాకులాట
ఉత్తగ పంచుతున్నట్టు ఉరుకులాట
కౌంటర్ వద్ద పడిగాడ్పులు
టోకెన్ దొరికితే
లాటరీ గెలిచిన సంబరం
"అల్ప" యజ్ఞానికి అగ్న్యాధానం
ఇడ్లీ దోశ పూరి వడ బజ్జి
పేరు చెబితే తిన్నంత బరాబర్
ప్లేటుకు నాలుగు
అదొకటి ఇదొకటి
అన్ని తీర్లు ఒక్కొక్కటి
పిట్టకు పెట్టినట్లు అరొక్కటి
నిలబడి ఒక బుక్క
కూర్చొని రెండు బుక్కలు
బ్రేకులు తీసుకుంటూ
బ్రేక్ ఫాస్టు ఆంబుక్కలు
పాచిన చెట్నీ అమృతం
పులిసిన పప్పు ప్రసాదం
నల్లని నూనెతో పావనం
ముక్కినది అయినా మజానే
సైడ్ ఎఫెక్టులున్నా
"సై" చూడాలని నాలుక నాట్యం
ఇంటి కోడి పప్పుతో సమానం
బయటి కారమైనా కోడితో
సర్వసమానం
పైసా విలువ తరిగి
బద్ధకం పెరిగి
ఫ్యాషను పెట్రేగి
రెడీమేడ్ పుడ్డు దండయాత్ర

**బొల్లం బాలకృష్ణ, కరీంనగర్**



# ఆర్టీసీవిలీనం: కార్మికులకు 'ఉరితాడు'గా మారిందా?

### 2,400 కోట్ల బకాయిల మాటున ప్రైవేటీకరణ కుట్ర

తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TSRTC) ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం 43 వేల మంది కార్మికులకు స్థిరత్వం తీసుకురావాలని భావించారు. కానీ ప్రస్తుత పరిణామాలు అందుకు విరుద్ధంగాఉన్నాయి. కార్మికుల జీవితాలలో స్థిరత్వానికి బదులు మరింత భయం నెలకొంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలకమైన హామీ ఇచ్చింది. అది ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన పూర్తి పే స్కేల్ అమలు. ప్రస్తుతం ఆ హామీ అమలులో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇది కార్మికులను తీవ్ర నిరాశకు గురిచేసింది. మరోవైపు ఆర్టీసీని క్రమంగా ప్రైవేటీకరణ వైపు నడిపించే వ్యూహాలు కనిపిస్తున్నాయి. ఈవ్యూహాల పట్ల కార్మికులకు అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిణామాలు వారిని తీవ్ర ఆందోళనలోకి నెట్టివేశాయి. సాంకేతికంగా వారికి ప్రభుత్వ ఉద్యోగుల హోదా దక్కింది. అయితే ఆ హోదాకు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు అందలేదు. తమకు దక్కిన ఈ విలీనం ఒక ఉరితాగా మారిందా అనివారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ మొండి వైఖరి సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. సుదీర్ఘ పోరాటం తర్వాత సాధించుకున్న ఈ విలీనం ఇప్పుడు వారికి భారంగా మారింది. వేతనాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈజాప్యం ఆర్టీసీ మనుగడపైనే అనుమానాలు కలిగిస్తోంది. అందుకే ప్రైవేటీకరణ ముప్పు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ క్లిష్టపరిస్థితిలో ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

**ఆర్థిక భారం నెపంతో హామీ ఉల్లంఘన- పే స్కేల్ గాల్లో దీపమేనా**

ఆర్టీసీ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరణ చేసి, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన స్కేల్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్ర మొండి వైఖరిని ప్రదర్శిస్తోంది. సుమారు 43వేల మందికి పూర్తి పేస్కేల్ వర్తింపజేస్తే రాష్ట్ర బడ్జెట్‌పై వేల కోట్ల అదనపు భారం పడుతుందనేది ప్రభుత్వ వైఖరి వెనుక ప్రధాన కారణం. దీనికి తోడు, 'మహాలక్ష్మి' పథకం అమలు ద్వారా



మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించినందున, ఆ పథకానికి సంబంధించిన సుమారు 2,400 కోట్ల బకాయిలను కూడా ప్రభుత్వం ఆర్టీసీకి సకాలంలో విడుదల చేయలేకపోతోంది. బకాయిల విడుదలలోనే ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం, హామీ ఇచ్చిన వేతన భారాన్ని మోయడానికి వెనుకాడుతోంది. దీంతో, కార్మికులు తమకు దక్కిన హోదాకు తగిన ప్రయోజనాలు దక్కక, ఉద్యోగ భద్రత విషయంలో నిస్సత్తువకు లోనవుతున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం నమ్మకద్రోహం కిందికే వస్తుందని ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఒక వైపు పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, మరోవైపు వేతన సవరణ మరియు పే స్కేల్ అమలులో జాప్యం కారణంగా వేలాది మంది కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

**2,400 కోట్ల బకాయిల మాటున ప్రైవేటీకరణ వ్యూహం**

ఆర్టీసీకిబకాయిలు సకాలంలో చెల్లించకపోవడం వల్ల సంస్థ ఆర్థికంగా బలహీనపడటాన్ని ఆసరాగా తీసుకుని, పాక్షిక ప్రైవేటీకరణ చర్యలను ప్రోత్సహిస్తున్నారనేది కార్మిక సంఘాల ప్రధాన ఆరోపణ. పూర్తిస్థాయిలో ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయకపోయినా, కీలక ఆదాయ మార్గాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే వ్యూహం కనిపిస్తోంది. లాభాల్లో ఉన్న కొరియర్/కార్గో (లాజిస్టిక్స్) సేవలను ప్రైవేట్ సంస్థలకు లీజుకు ఇవ్వడం లేదా భాగస్వామ్యం చేయడం ద్వారా సంస్థ యొక్క స్థిర ఆదాయ మార్గాన్ని మూసివేయడం, అలాగే అప్పులు తీర్చుకోవాలనే నెపంతో సంస్థకు చెందిన విలువైన స్థలాలు, ఆస్తులను అమ్మకానికి పెట్టడం వంటి చర్యలు ఆర్టీసీని మరింతగా నిర్వీర్యం చేస్తాయి. కొత్తగా కొనుగోలు చేసే ఎలక్ట్రిక్ బస్సులను కూడా GCC (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్) పద్ధతిలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం ద్వారా ప్రభుత్వ రంగాన్ని క్రమంగా ప్రైవేట్ వైపు మళ్లిస్తున్నారనే భయం వ్యక్తమవుతోంది. ఈ చర్యలన్నీ అంతిమంగా ఆర్టీసీని మూసివేత దిశగా నడిపించే కుట్రలో భాగమని కార్మికులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

**ప్రభుత్వ బాధ్యత మరియు కార్మికుల ఆశ**

ఆర్టీసీ ఆర్థిక ఇబ్బందులకు ప్రభుత్వమే కారణమని కార్మిక సంఘాలు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే మహాలక్ష్మి పథకం కింద పేరుకుపోయిన ?2,400 కోట్ల బకాయిలను విడుదల చేసి, సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కేవలం హామీలకు పరిమితం కాకుండా,ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ కార్మికులకు పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలు కల్పించాలి. మహాలక్ష్మి బకాయిలు మరియు పే స్కేల్ అమలు చేయడంలో ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేయడం, ఆర్టీసీని మరింత దివాలా అంచుకు నెట్టి, తద్వారా సంస్థ మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే పరోక్ష వ్యూహంలో భాగమనీ కార్మికులు బలంగా విశ్వసిస్తున్నారు. ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోవడం ,లాభదాయక విభాగాలను కాపాడుకోవడం ద్వారానే ఆర్టీసీ మనుగడ సాధ్యమవుతుంది. లేదంటే, 43 వేల మంది కార్మికుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ అంశాలపై స్పష్టతనిచ్చి, ఎన్నికల హామీని నిలబెట్టుకోవడంతోపాటు, సంస్థ బలోపేతం దిశగా చర్యలు చేపట్టకపోతే, రాష్ట్రంలో రవాణా వ్యవస్థ సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది.

**ఆర్టీసీలో అన్యాయపు ఆంక్షలు**
**కండక్టర్‌కు ఉరితాడు, ప్రైవేటు డ్రైవర్‌కు రాయితీ!**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TSRTC)లో ప్రస్తుతం అమలవుతున్న నిబంధనలు కార్మికుల పట్ల వివక్షతో కూడిన కఠినత్వాన్ని ప్రదర్శిస్తున్నాయి. కండక్టర్లు చిన్నపాటి తప్పిదాలు చేసినా, అనారోగ్యం కారణంగా ఒక్కరోజు డ్యూటీకి ఆబ్సెంట్ అయినా సస్పెండ్‌లు లేదా రిమూవల్ ఫ్రం సర్వీస్‌ల వంటి తీవ్ర శిక్షలు ఎదుర్కొంటున్నారు. అయితే, అదే సమయంలో, కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రికల్ బస్సులపై 'వన్ మెన్ సర్వీస్' పేరుతో డ్రైవర్లు టికెట్ ఇవ్వకుండా బస్సు నడుపుతున్నా, ఈ విధానం వల్ల సంస్థకు నష్టం వాటిల్లుతున్నా, వారిపై చర్యలు తీసుకునేవారు కరువయ్యారు. ప్రైవేట్ హైర్ బస్సుల డ్రైవర్లు డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడితే కేవలం జరిమానాతో సరిపెడుతుండగా, ఆర్టీసీ డ్రైవర్ అదే పనిచేస్తే ఉద్యోగం నుంచే తొలగింపు అనే కఠిననిబంధన అమలవుతోంది. ఇప్పటికే పనిభారం పెరిగిపోయి, నిద్రలేని డ్యూటీలు చేస్తున్న డ్రైవర్లకు అత్యవసర పరిస్థితుల్లోనూ సెలవులు మంజూరు కావడం లేదు. ఇంట్లో చుట్టాలు వచ్చినా, ఇంటి ముందు శవం ఉన్నా, చివరికి కూతురు నిశ్చితార్థం ఉన్నా డ్రైవర్లకు లీవ్ దొరకని దయనీయ పరిస్థితి ఆర్టీసీలో నెలకొంది. ఈ విధంగా, ఒకే సంస్థలో ఒకేరకమైన ఉద్యోగుల పట్ల వేర్వేరు నిబంధనలు, వివక్షా పూరితమైన శిక్షలు అమలు కావడం కార్మిక సంఘాలలో తీవ్ర ఆగ్రహాన్ని, ఆందోళనను రేకెత్తిస్తోంది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్**
**విశ్లేషణ**
**(9848559863)**



## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్



**నిజామాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 8(నినాదం):** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో పరామర్శించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మృతి చెందడంతో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ బుధవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రేకు ల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి, అమ్మ లక్ష్మీ నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అనంతరెడ్డి,మాజీ సర్పంచ్ పద్మ రెడ్డి,బీజేపీ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వరి,బీజేపీ నాయకులు,బీజేపీ కార్యకర్తలున్నారు.

### పెండింగ్లో ఉన్న పదవీ విరమణ ప్రయోజనాలకై

## దశల వారి పోరాటానికి సన్నద్ధం



**ఖమ్మం, అక్టోబర్ 8(నినాదం):** ఖమ్మంలోని కవి రాజనగర్ సాయి బాబా దేవాలయ ప్రాంగణంలోని వేదుకల మందిరంలో విశ్రాంత పోలీసుఅధికారుల సంఘం సర్వ సభ్య సమావేశం సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధా కృష్ణమూర్తి పి.డి. వెంకటనారా యణల ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో విశ్రాంత ఎస్పీ మరియు వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, విశ్రాంత అదనపు ఎస్పీలు ఎస్ వి ప్రతాపరెడ్డి, బిల్లా అశోక్ కుమార్, ఆర్ సాయి బాబా విశ్రాంత డిఎస్పీలు కె నర్సయ్య, ఈశ్వరయ్య, ఆకుల వెంకయ్య మరియు విశ్రాంత సిఐలు, ఎస్సైలు మాట్లాడుతూ పదవీ విరమణ చేసి రెండు సంవత్సరములు కావస్తున్నా పెన్షన్ తప్ప, ఇతర రిటైర్మెంట్ ప్రయోజనాలను ప్రభుత్వం పెండింగ్లో ఉంచినందున విశ్రాంత పోలీస్ కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కొందరు చనిపోయారని, ప్రజారక్షణలో 40 సంవత్సరాల పైన సర్వీస్ కాలమే పూర్తిచేసి ప్రాణాలను ఒడ్డి తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని, రాష్ట్రంలో లేకుండా చేసిన తమను ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని, ప్రభుత్వం కళ్ళు తెరిపించడానికి దశల వారిగా ధర్నా, రిలే నిరాహార దీక్షలు మరియు ప్రభుత్వాన్ని లెక్కచేయకుండా నిరాహార దీక్షల వంటి ఉద్యమాలు నిర్వహించాలని, జిల్లాకు మంత్రుల ముఖ్యమైన మంత్రులు క్యాబినెట్లో ఉన్నా వారికి ప్రయోజనం చేకూరడంలేదని అన్నారు. అనంతరం 80 సంవత్సరములు పూర్తి చేసుకున్న విశ్రాంత పోలీసు అధికారులు కే. దక్షిణామూర్తి,పి. కృష్ణమూర్తి,ఎండి రసూలుద్దిన్, ఎస్ కేశవులు, గులాం మొయినుద్దీన్, ఆర్ వెంకటేశ్వర్లు, సయ్యద్ షబ్బీర్ అలీ, ఎస్ కృష్ణ, కే నరసయ్య, ఎండి యూసుఫ్ మియా, ఈ.కృష్ణమూర్తి, యం. వెంకట్రావు, కే ప్రభాకర్, జమీల్ పాషా, నరసరాజు, రవీందర్ రెడ్డి,ఎస్కే జానీ మియాలకు ఘనంగా సన్మానం చేసి వారి సుదీర్ఘ జీవిత ప్రయాణాన్ని కొనియాడినారు. సంఘం బలోపేతానికి విశ్రాంత ఎస్సై శీలం సిద్దారెడ్డి 5016రూపాయల నగదు విరాళంగా అందజేసినారు. విశ్రాంత పోలీస్ అధికారుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత సేవలు అందిస్తున్న స్వంఘాని హాస్పిటల్ వైద్యులకు మరియు ఇతర వైద్యులకు సంఘం కృతజ్ఞతలు తెలిపినది. కార్యక్రమానికి ముందు శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరము విక్రమ్ సింగ్ నాయకత్వంలో జరిపి సభ్యులందరికి కంటి పరీక్షలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు కే సోమయ్య, ఎస్ సంజీవరావు, బి నాగేశ్వరరావు, జయకర్ బాబు, సిహెచ్ రంగారావు గులాం దస్తగిరి,బి చంద్రశేఖర రావు, ఎస్ కె సిద్దయ్య, కె వెంకటేశ్వర్ రెడ్డి, బి హరి సింగ్, కె దావీదులు పాల్గొన్నారు.

## మహాత్ముడి విమర్శించేంత గొప్ప వ్యక్తా..?

**ప్రపంచ దేశాలే ఆయన త్యాగాన్ని కీర్తిస్తాయి..**
**అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**
**ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్**



**భద్రాద్రి కొత్తగూడెం (ప్రతినిధి, అక్టోబర్7(నినాదం):** 'జాతిపిత మహాత్మా గాంధీపై నటుడు శ్రీకాంత్ భరత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, దేశానికి స్వాతంత్య్రం సాధించడంలో అహింసా మార్గంలో కీలకపాత్ర పోషించిన మహాత్మా గాంధీని ప్రపంచ దేశాలు సైతం కీర్తిస్తాయి, అటువంటి మహనీయుడిని విమర్శించడం ద్వారా వార్తల్లో నిలవాలని కొంత మంది ప్రయత్నించడం హేయమైన చర్య అని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ అన్నారు. మహాత్మ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మ గాంధీ దేశ స్వాతంత్య్రం కోసం ఎంతో శ్రమించారని, అలాంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించడం ద్వారా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు. కావున వెంటనే శ్రీకాంత్ భరత్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ హోమ్ గార్డ్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం) :** బైక్ పై వెళ్తున్న వ్యక్తి సెల్ ఫోన్ రోడ్డు పై పడిపోగా దానిని గమనించి యజమానికి అప్పగించి ట్రాఫిక్ హోంగార్డు నిజాయితీ చాటుకున్నాడు. ట్రాఫిక్ సిఐ పబ్బ సాయిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు చెందిన బలవంతరావు నిజామాబాద్ పట్టణానికి శుభకార్యం కోసం బుధవారం సాయంత్రం దేవి రోడ్డులో బైకుపై వెలుచుండగా తన జేబులో ఉన్నటువంటి ఫోను రోడ్డుపై పడిపోగా అక్కడే విధులు నిర్వహిస్తున్నటువంటి ట్రాఫిక్ హోంగార్డు నూర్సింగ్ సెల్ ఫోన్ గమనించి యజమాని బలవంతరావుకి సమాచారం అందించారు. వెంటనే బాధితునికి ట్రాఫిక్ సిఐ ప్రసాద్, సిబ్బంది ఆధ్వర్యంలో ఫోన్ పోగొట్టుకున్నటు వంటి వ్యక్తికి సెల్ ఫోన్ అందజేశారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ విలువ 20 వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. నిజాయితీ చాటుకున్నటువంటి హోంగార్డ్ నూర్ సింగ్ ని ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పబ్బ ప్రసాద్ లు అభినందించారు.

### ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్

## వెంకటయ్య జన్మదిన వేడుకలు



**మునుగోడు అక్టోబర్ 8 (నినాదం):** జన హృదయ నేత, రైతన్నల నేస్తం, కోమటిరెడ్డి రాజన్న ఆశయాల సారధి , మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జన్మదిన వేడుకలు. ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, షాది ఖానా చైర్మన్ కరీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సంజయ్ బాబు, మోగదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ కౌన్సిలర్ కొరకోని లింగస్వామి, కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, వీరమల్ల సత్తయ్య గౌడ్, తూర్పునూరు రవి గౌడ్, తదితరులు పాల్గొని చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వృద్ధులకు సేవలందించడం అభినందనీయం

**జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీం సుల్తానా**



**కల్వకుర్తి, అక్టోబర్ 8 (నినాదం):** వృద్ధులకు సేవలందించాడం అభినందనీయమని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీం సుల్తానా అన్నారు. బుధవారం పట్టణంలోని డిడబ్ల్యూఓ, ప్రజల భాగస్వామ్య సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీం సుల్తానా సందర్శించారు.ఆనంతరం వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు ఆమె పంపిణీ చేశారు.ఈసందర్భంగా వృద్ధాశ్రమంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులోజిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీం సుల్తానా మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న వారిని చేరదీసి, ఆదరించడం అభినందనీయమని పేర్కొన్నారు. వృద్ధులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆమె సూచించారు. వృద్ధుల హక్కులను కాపాడడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీం సుల్తానా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పీ.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బీ.పద్మ, యోగా టీచర్ సునంద, సిబ్బంది రజిత, వృద్ధులు, పలువురు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఖమ్మం నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నా

**తుమ్మల నాగేశ్వరావు**

**పలు డివిజన్లలో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన**







**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం):** ఖమ్మం నగర అభివృద్ధికి కట్టుబడి వున్నానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు బుధవారం మంత్రి ఖమ్మం నగరంలో 18, 46 డివిజన్ లలో పర్యటించి సీసీ రోడ్లతో పాటు సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధి దిశగా నా శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. అభివృద్ధి పనులు పదికాలాల పాటు నాణ్యతతో ఉండేలా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేయాలని సూచించారు.మురికి కాల్వల పక్కన నివసించే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా పట్టణంలో మౌలిక సదుపాయాల విస్తరణకు కృషి జరుగుతోందని అన్నారు.ఖమ్మం నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా మార్చాలని పిలుపునిచ్చిన మంత్రి ప్లాస్టిక్ కంపెనీలు మూసివేయకపోతే కాలుష్యానికి అడ్డుకట్ట వేయడం సాధ్యం కాదు అన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని సూచించారు. యూరియా అధిక వాడకం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని, రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నగర అభివృద్ధి వేగంగాకొనసాగుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, డివిజన్ కార్పొరేటర్లు,జిల్లా నాయకులు సాధు రమేష్రెడ్డి పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8(నినాదం)** ఎన్నికలనిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ మధిర నియోజకవర్గంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి బుధవారం పర్యటించారు. మధిర మండలం పరిధిలోని 175 మంది స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ వేదిక నందు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రైనింగ్ కార్యక్రమంలోపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల ధిశానిర్దేశం చేశారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ ప్రతి అధికారి కొత్తగా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు భావించి జాగ్రత్తగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని అన్నారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈవిఎం యంత్రాలతో జరిగితే, స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగనున్నాయి అని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలనికలెక్టర్సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి సంపూర్ణ అవగాహనతో బయటకు పోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై సంపూర్ణ పట్టు ఉండాలన్నారు.రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి తీసుకున్న దగ్గర నుంచి మళ్లీ అప్పగించే వరకు పూర్తి బాధ్యత పోలింగ్ సిబ్బందిపై ఉంటుందన్నారు.రిజర్వ్ ఉన్న అధికారులు కూడా రిపోర్ట్ చేయాలని అన్నారు. శిక్షణకు రాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేం ద్రాలలో మనం చేసే ప్రతి పని నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు.కార్యక్రమంలో మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్స్కి రేయిన్ కోర్ట్స్లు అందజేత



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం) :** వర్షాకాలంలో, చలికాలంలో విధుల నిర్వహణ హోమ్ గార్డ్స్ కు ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తలో నిజామాబాద్ లోని 362 మంది హోంగార్డ్స్కు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య రేయిన్ కోర్ట్స్ ప్రధానం చేశారు.ఈ సంద˘ర్భంగా సీపీ మాట్లాడుతూ వర్షాకాలంలో చలికా లం సమీపిస్తున్న సందర్భంగా ప్రతిఒక్కరు ఈరేయిన్ కోర్ట్సను సద్వినియోగం చేసుకోవాలని, విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసరనిమిత్తం ఉపయోగించు కోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీ.సీ.పీ (ఏ.ఆర్) రామచంద్ర రావు, హోంగార్డ్స్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్, హోమ్ గార్డ్స్ సిబ్బంది తదితరులున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం) :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గాంధీ నగర్ లో గల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్యక్షులు ఆకుల రాజు, కోశాధికారి గోపికృష్ణ, సభ్యులు అల్లాపూర్ రాజేష్, బారడ్ బాలాజీ రావు, మాధవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సైలుగా పదోన్నతి పొందిన సిబ్బందిని

## అభినంధించిన సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్సై నుండి ఎస్సైలుగా ప్రమోషన్ పొందినవారు నిజామాబాద్ పోలీస్కమిషనర్ సాయి చైతన్యని కలిసారు. బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పదోన్నతి పొందిన ఈశ్వర్, గంగా ప్రసాద్ లకు సిపిఅభినందించారు.గతకొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్నటువంటి ఏఎస్సై నుండి ఎస్సై లుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందినటువంటి ఎస్సైలకు సీపీ శుభాకాంక్షలు తెలిపారు.

## భార్యను చంపిన భర్త





**చేవెళ్ల అక్టోబర్ 8 (నినాదం ):** భార్యను సున్నితో గొంతుకు ఉరివేసి అతి కిరాతకంగా హత్య చేసిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ అనుబంధం గ్రామమైన వెంకన్న గూడ గ్రామంలో మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. వెంకన్నగూడ గ్రామానికి చెందిన వానరాసి జంగయ్య నగరంలో ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు భార్యలు. రెండవ భార్య రజిత(30)తో గత రెండేళ్లుగా మనస్పర్ధలున్నాయి. సోమవారం ఉదయం మాట్లాడుకుందామని ఆమెను నగరం నుంచి వెంకన్న గూడ గ్రామానికి తీసుకువచ్చాడు. గ్రామ పెద్దల సమక్షంలో సయోధ్య కొరకు ప్రయత్నించగా విఫలమైంది. మనస్థాపానికి గురై మద్యం మత్తులో భార్య రజిత మెడకు చున్నీ తొ ఉరివేసి బండరాయితో తలపై బాది అతి కిరాతకంగా హత్య చేశాడు. అనంతరం గ్రామస్తులకు తెలిపి, చేవెళ్ల పోలీస్ స్టేషన్ లొంగిపోయాడు, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం) :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా , ప్రశాంతంగా నిర్వహించాలని నిజా మాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. బుధవారం పోలీస్ కార్యాలయంలోని కమండ్ కంట్రోల్ హాల్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని , నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు. వెంటనే కమీషనరేట్ కేంద్రంలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని,దీనికి అను భవజ్ఞులైన అధికారులను, సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఈ సెల్ కమీషనరేట్ వ్యాప్తంగా అధికా రులకు సమన్వయకర్తగా వ్యవహ రిస్తుందన్నారు. అతి త్వరలో అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు కేంద్రా లను ఏర్పాటు చేయనున్నామని, ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ఎన్నికల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల నేరస్తులను, రౌడీ షీటర్లను ఆయా రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. సరైనఆధారాలు లేకుండారూ. 50వేల కంటే ఎక్కువ నగదును వెంట తీసుకువెళ్లరాదని, ఈ నిబంధన ఉల్లంఘిస్తే అట్టి మొత్తాన్ని సీజ్ చేయాలని సీపీ ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని పోలీస్ కమీషనర్ సూచించారు. ఎన్నికల హ్యాండ్బుక్లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, అనుమానాలు ఉంటే ఉన్నతాధి కారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్కు కేటాయించే పోలీసు అధికారులకు అవసరమైతే శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, , శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు, సిసిఆర్బిసిఐ సతీష్, ఎలక్షన్ సెల్ సీఐ వీరయ్య, జిల్లాలోని సి.ఐలు ఎస్ఐలు, ఐటికోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్లో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం) :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు, ఆర్మూర్ శాసన సభ్యులు జీవన్ రెడ్డి సూచన మేరకు ఆర్మూర్ పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు పూజ నరేంధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను బుధవారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా పూజ నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకాని 420 హామీలను ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ హామీలను నెరవేర్చకుండా బాకీ పడ్డ మొత్తాన్ని ఒకే దఫాలో చెల్లించాలని అర్హులందరికీ 24 నెలల బాకీలను చెల్లించాలని లేకపోతే ప్రజలు వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ దగా కోరు పాలన విధానంతో రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఇప్పటికైనా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్వసమాజ్ అధ్యక్షులు సుంకరి రవి, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ ఈగ గంగాధర్,ఆర్మూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ నర్మె నవీన్, యువజన అధ్యక్షులు గుంజల పృధ్వీ రాజ్, అగ్గు క్రాంతి, సెల్ టౌన్ ధ్యక్షులు జన్నాపల్లి రంజిత్ సీనియర్ నాయకులు మీరా శ్రవణ్, ఇందూర్ విజయ్,మైనార్టీ నాయకులు అర్షద్, లతీఫ్, రహ్మద్ భాయ్, శైఫ్, మరియు చరణ్, ప్రితం, శైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మోప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు చేయూత



**చేవెళ్ల, అక్టోబర్ 8 (నినాదం):** మోప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు వివిధశిక్షణను అందిస్తూ ఆర్థికంగా ఎదగడానికి సహకారం అందిస్తుందని మోప్మా రంగారెడ్డి జిల్లా ఈడి వెంకటనారాయణ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల పురపాలక సంఘ కార్యాలయంలో మెప్మా, మహిళా సంఘాల గ్రూపు సభ్యుల సమావేశం, ఐకెపి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఈడి వెంకటనారాయణ పాల్గొన్నారు.మహిళా సంఘాలగ్రూపులను మెప్మామిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పవర్ టి ఇన్ మున్సిపల్ ఏరియా కు మహిళా సంఘాల ఆర్పి అనుసంధానం చేస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాలకు వివిధ సెక్షన్లు అందిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సహకారం అందిస్తుందని అన్నారు.కార్యక్రమంలో చేవెళ్ళ పురపాలక కమిషనర్ వెంకటేశం, డైరెక్ట్ మిషన్ కోఆర్డినేటర్, ఇందిరా, మహిళాసంఘాల సభ్యులు పురపాలకసంఘ సిబ్బంది లు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

**రేవా డిమాండ్**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 08 (నినాదం):** 30, 40 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగం చేసి అన్ని వర్గాల ప్రజలకు తమ వంతు సహకారం అందించిన తమకు ఉద్యోగ విరమణ అనం తరం రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని రేవా రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రిటైర్డ్ అయి 18 నెలలు గడు స్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి బకాయిలు చెల్లించకపోవడం వల్ల తమ పరిస్థితి దారు ణంగా ఉందన్నారు. పిల్లల పెళ్లిళ్లు, ఇంటి నిర్మాణం, విద్య, ఈఎంఐ, ఆసుపత్రి ఖర్చులు తదితర సమస్యలతో తీవ్రంగా ఆర్థిక ఇబ్బంది లను ఎదుర్కొంటున్నామన్నారు. అప్పులు తీర్చ లేక, వడ్డీలు కట్టలేక వారి వేదింపులు తట్టు కోలేక మనోవే దన గురవుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమవి గొంతెమ్మ కోరికలు కావని ఆర్థిక సమస్యలు జీవన్మరణ సమస్యగా మారాయన్నారు. జీపీఎఫ్, ఈ ఎల్ తదితర ఆరు రకా లుగా బకాయిలు ఉన్నాయని అందు లో రెండు రకాల మాత్రమే ప్రభుత్వం ఇస్తుందని మిగిలిన నాలుగు రకాలు తమ వేత నంలో నుంచి కట్ చేసుకుని ఉద్యోగ విరమణ పొందిన తర్వాత అందజేస్తారని తెలియజేశారు. తమ వద్ద కట్ చేసిన సొమ్మును కూడా ఇవ్వ కుండా నెలల తరబడి పెండింగ్లో పెట్టడందా రుణమన్నారు. అనారోగ్యం మనోవేదనతో ఆత్మ హత్య చేసుకున్న సంఘటనలు కూడా చోటు చేసుకున్నా యన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13000 మంది ప్రభుత్వ ఉద్యోగం విరమణ చేసిన వారున్నారు. పెన్షన్ బకాయిలను నెలకు 1000 కోట్ల చొప్పున విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు తాము ఎవరికి వ్యతిరేకం కాదని రోజు రోజుకు క్షీణిస్తున్న ఆరోగ్య పరిస్థి తిలపై తమ ఆవేదనను వ్యక్తం చేసామని వారు తెలిపారు ఈ సమావేశంలో 2024 మార్చి నుం డి ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) అధ్యక్షుడు సింగా రపు జయరాం, ప్రధాన కార్యదర్శి ముష్వల భారతి, రామారావు,లక్ష్మయ్య,నాగేందర్, రామకోటేశ్వరరావు, గోవింద రావు, కృష్ణారావు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నయవంచనపై బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, అక్టోబర్ 8 (నినాదం):** కాంగ్రెస్ నయవంచన పై బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాల పైన బాకీ కార్డు ఉద్యమాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసం చేస్తుందనారు. ప్రభుత్వంలోకి వచ్చిన 100 రోజులలో హామీలన్నీ నెరవేరుస్తానని చెప్పి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నాచారం, అక్టోబర్ 8 (నినాదం):** మల్లాపూర్ డివిజన్ వివిఎన్ఆర్ గార్డెన్‌లో ఉప్పల్ మండలానికి చెందిన 224 కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి ఆర్థిక సహాయంగా దోహదపడుతుంది, ప్రతి ఒక్క లబ్దిదారులు తీసుకున్న చెక్కులను వెంటనే అకౌంట్లో డిపాజిట్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసిల్దార్ వాణి రెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చిప్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జి హెచ్ ఎం సి అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గణేష్, ఎండి జాకీర్ , పెరికె శివ, సంతోష్ కుమార్ ముదిరాజ్, ఎండి లాయక్, మైసిగారి శ్రీనివాస్, రషీద్, కృష్ణ గౌడ్, కొలన్ బల్ రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఏర్పడి ఇరవై ఏండ్లు

**ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారితనం, అవినీతి కట్టడికి ఈ చట్టం ఉపయోగం**

**అవగాహన సదస్సులో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం):** సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని చట్టం ద్వారా ప్రయోజనం పొందాలన్నదే సమాచార హక్కు చట్టంయొక్క ముఖ్య ఉద్దేశమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సమాచార హక్కు చట్టం -2005 వారోత్సవాలలో భాగంగా బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం -2005 పై అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధికగుప్తా లతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం -2005 ఏర్పడి 20 సంవత్సరాలు అవుతున్నదని, ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు పరుస్తూ ప్రజలలో అవగహన కల్పిచేందుకు కమీషన్ అవగహన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించిందని అన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలోఈ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయాలలో ఈ అవగహన సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి తెలియ జేయడమే కాకుండా, ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, చట్టం వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలలో పూర్తిఅవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కార్యాలయంలో ఎపిఐఓ, పిఐఓ, అప్పీలేట్ అథారిటిగా నియమిస్తూ,ఆర్టిఐ దరఖాస్తులను స్వీకరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ చట్టంలో తిరస్కరణలకు కూడా కారణాలు తెలిపే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఎపిఐఓ, పిఐఓ దరఖాస్తుదారునితో సానుకూల దృక్పధంతో వ్యవహరించాలని అవసరమైన మేరకు మార్గనిర్దేశం అందించి సానుకూలంగా స్పందిస్తూ సహకరించాలన్నారు. ప్రతి డిపార్ట్ మెంట్ చేసే పనులు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అందుకు క్రియాశీలమైన సమాచారం ఇవ్వాలన్నారు. ఈ చట్టం అమలు ద్వారా అవినీతి తగ్గుతుందన్నారు.

అనంతరం జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమాచార హక్కు చట్టం -2005 పై ఎపిఐఓ, పిఐఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చట్టం పై ప్రజల సందేహాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, ఎఓరామ్మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎపిఐఓ, పిఐఓ, తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ జి.హెచ్.ఎం.సీ పార్క్‌లో రూ.28.2 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ.వివేకానంద, కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డి, సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు మాట్లాడుతూ కాలనీలలో ఏర్పాటు చేస్తే పార్కులను, ఓపెన్ జిమ్ములను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు,ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సిద్దిరాములు,సుమేర్ సింగ్,గోవర్ధన్ రెడ్డి,చంద్రా రెడ్డి,శ్రీదేవి,సంజీవ్ రెడ్డి,వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య,సాయి బాబా,నాగదీప్ గౌడ్,పాపయ్య దొర,మహేష్,శ్యామ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు పత్రాలు పంపిణీ



**వికారాబాద్, అక్టోబర్ 8(నినాదం ):** వికారాబాద్ శాసన సభ్యుడు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం అంతగిరి పల్లి పదవ వార్డులు ఇందిరమ్మ ఇళ్ళ మంజూరీ పత్రాలను పా పంపిణి చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిస్తాత్మ కంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల్లో వేగం పుంజుకుందని వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను అందజేసిన అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్ లో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి దశలో ఇళ్ళ నిర్మాణలు దాదాపు పూర్తయ్యాయని చెప్పారు. ప్రస్తుతం రెండవ దశకు సంబంధించిన మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యానాయక్, మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవిరెడ్యానాయక్ గారు, శ్రీనివాస్ ముదిరాజ్ గారు, మల్లికార్జున్ గౌడ్ గారు, అనంతయ్య, రాజు నాయక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పెట్టుబడి, మోసాలతో అప్రమత్తంగా ఉండాలి

**సీఐ వెంకట్ హెచ్చరిక**



**వికారాబాద్, అక్టోబర్ 8(నినాదం):** మోమిన్ పేట సిఐ పరిధిలోని మోమిన్‌పేట, మర్పల్లి, నవాబుపేట, మండల ప్రజలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తం గా ఉండాలని మోమిన్ పేట సిఐ వెంకట్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నవాబుపేట, గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులు సైబర్ మోసాలకు గురైనట్లు ఫిర్యాదులు చేసారని తెలిపారు. బాధితులు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఇన్వెస్ట్ చేస్తే అధిక లాభాలు వస్తాయి అనే ప్రకటనను చూసి నమ్మి ఆన్‌లైన్ ద్వారా మొత్తం రూ.6 లక్షలు పెట్టుబడి పెట్టగా, డబ్బు తిరిగి రాక మోసానికి గురైనట్లు తెలిసిందని, అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కూడా ఒక గేమింగ్ అప్లికేషన్ ద్వారా ఇన్వెస్ట్ చేస్తే డబ్బు వస్తుందదనే నమ్మకంతో పెద్ద మొత్తంలో నష్టపోయాడని చెప్పారు. ఈ ఘటనలపై ఆయన తక్షణ చర్యలు తీసుకుని, ఫిర్యాదులను సైబర్ క్రైమ్ అధికారులకు 1930 హెల్ప్‌లైన్ ద్వారా పంపించినట్లు తెలిపారు. తద్వారా బాధితుల డబ్బు నిలిపివేయడానికి అవసరమైన చర్యలు ప్రారంభమయ్యాయని అన్నారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఐ జి. వెంకట్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఇలాంటి మోసాలకు గురికావద్దని సూచించారు. సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి యాప్‌లలో తెలియని వ్యక్తులు లేదా అనుమానాస్పద వెబ్‌సైట్ల ద్వారా పెట్టుబడులు పెట్టవద్దని హితవు పలికారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అనే వాగ్దానాలకు లోబడకూడదని ఇ లాంటి మోసపూరిత లింకులు ద్వారా వ్యక్తిగత వివరాలు, డబ్బు ఇవ్వడం వలన ఆర్థిక నష్టం జరుగుతుందని అన్నారు.ప్రజలు ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలన్నారు. అదేవిధంగా మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, అక్టోబర్ 8 (నినాదం):** అల్వాల్ డివిజన్లోని ప్రతి కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తానని కార్పొరేటర్ చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి కిషన్ ప్రసాద్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాల్ నివాసులు కార్పొరేటర్ క ఎప్పుడో వేసిన డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయక అంతర్గత రోడ్లు, వాటర్ స్టాగ్నేషన్ ,విద్యుత్ దీపాలు సరిగా వెలగక వంటి సమస్యలను కార్పొరేటర్ కు కాల్ నివాసులు విన్నవించారు. అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు , ఏ ఈ ప్రశాంతి , శేఖర్ , ఇమ్రాన్ కాలనీవాసులు బాలరాజు, లోకేష్, సునీల్ , అశోక్, మల్లికార్జున్, రామచందర్, రాజేందర్, రాజకుమార్, రాములమ్మ యాదగిరి గౌడ్ , ప్రేమ్ కుమార్, సాజిద్ పాల్గొన్నారు.

# రోడ్లు ఇలా.. ప్రయాణమెలా..





**కనీసం గుంతలనైనా పూడ్చండి**

**ప్రజల వేడుకోలు**

**జవహర్‌నగర్, అక్టోబర్ 8 (నినాదం):** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్లు దారుణంగా ఉన్నాయి. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు మీద నడవడానికి కూడా వీలు లేకుండా రోడ్లు తయారయ్యాయని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీ ప్రజలు వాపోతున్నారు. గల్లీల రోడ్లు అయితే మరి దారుణంగా తయారయ్యాయని, మున్సిపల్ అధికారులకు పన్ను వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ కనీస సౌకర్యాలు కల్పించ డంలో ఘోరంగా విఫలమయ్యారని కాలనీ ప్రజలు వాపోతున్నారు. కార్పొరేషన్ పరిధిలోని బి జె ఆర్ నగర్, సంతోష్ నగర్, కెవిఎన్ఆర్ కాలనీ ఫేస్ 1, కేవిఎన్ఆర్ కాలనీ ఫేస్ టు, లక్ష్మీ నరసింహ కాలనీ, వికలాంగుల కాలనీ, నాచారం ఫైర్‌ఫైటింగ్ కాలనీ, గబ్బిలాల పేట రోడ్డు, వైయస్సార్ నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్, దొండ తోట, సంతోష్ నగర్, ప్రగతి నగర్ తదితర ప్రాంతాల్లోని గల్లి రోడ్లు మరి అధ్వానంగా తయారయ్యాయని, అధికారులు ఇప్పటికైనా స్పందించి కనీసం గుంతలను అయినా పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికలు జరిగే టైం లో మేమున్నామని ముందు వరుసలో ఉండే నాయకులు కనీసం రోడ్ల సమస్యలపై స్పందించకపోవడం దారుణం అన్నారు. కార్పొరేషన్ పరిధిలో నాయకుల పదవీకాలం ముగియడంతో, ప్రజల సమస్యలపై స్పందించే వారు లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి రోడ్ల సమస్యను ముఖ్యంగా గల్లీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

# 12 నుండి పిల్లలకు పోలియో చుక్కలు

**ఏర్పాట్లపై వైద్య అధికారి ఉమా గౌరి అధికారులతో ప్రత్యేక సమావేశం**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్8, (నినాదం):** కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా గౌరి ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేకంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ (డిటిఎఫ్) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు, ఏర్పాట్లు సమన్వయ చర్యలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమగ్రంగా చర్చించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు (5,24,973 మంది) పిల్లలకు పోలియో మోతాదు ఇవ్వడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లాలో మొత్తం 1,125 పోలియో బూతులు, 31 మొబైల్ టీములు, మరియు 31 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పల్స్ పోలియో కార్యక్రమం తేదీ 12 న అన్ని బూత్‌లలో ప్రారంభించబడుతుంది. అనంతరం 13నుండి 15 వరకు గృహ సందర్శనల ద్వారా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. జిల్లాలోని 0-5 సంవత్సరాల పిల్లలందరూ పోలియో మోతాదు తీసుకునేలా తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కౌశిక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మహేశ్వరి, డా. చంద్రకళ, డా. శ్రీదేవి, డా. సత్యవతి, అలాగే జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మెప్మా అధికారి మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**సిద్దిపేట (నినాదం) :** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు కోల రమేష్ గౌడ్ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డును సందర్శించి మీడియాతో మాట్లాడారు. నెల రోజులుగా మార్కెట్ యార్డులో మక్కలు పోసి వేచి చూస్తున్నా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని విమర్శించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ద్వారా రైతులు వేచి చూసి ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఎంఎస్పి 2400 ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తులకు 2050 రూపాయలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సిద్దిపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బలమైన శక్తి

**కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నినాదం):** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఓటు చోరి సంతకాల ప్రచార అవగాహన సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, శాట్ చైర్మన్ శ్రీ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, పీసీసీ కార్యదర్శులు గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, కోలన్ హనుమంత్ రెడ్డి, పీసీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి, భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భారతదేశ పౌరులు ఓటు హక్కుల తొలగింపును అంతం చెయ్యాలని డిమాండ్ చెయ్యాలని కోరారు..బిజెపి ప్రభుత్వం రాజకీయంగా దెబ్బతీసెందుకే ప్రజాసౌమ్యాన్ని కూని చేసేందుకే ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ సుఆలోచనతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతావాకలు జరగకుండా ఉండేదుకు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మెషిన్ రీడబుల్ ఓటర్ జాబితాను హక్కు దారుని ఫొటోలతో పాటు ఎన్నికలకు ముందు ఛాయాచిత్రాలతో కూడిన డ్యూప్లికేషన్, చేర్పుల జాబితాను బహిరంగంగా విడుదల చేసేలా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,చైర్మన్ లు, ఎస్ సి, బీసీ, ఎస్ టి, లేబర్ సెల్ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం

**సివిల్ కేసులలో ఎవరు కూడా తల దూర్చవద్దు**

**సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం**

**పోలీస్ కమిషనర్ ఎస్.యం. విజయ్ కుమార్**



**సిద్దిపేట (నినాదం):** సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ ఎస్. యం. విజయ్ కుమార్ లో మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలను ఉక్కు పాదంతో అణిచివేస్తామన్నారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.గంజాయి డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడానికి ప్రజలు యువతి యువకులు ప్రజా ప్రతినిధులు జర్నలిస్టులు పోలీస్ శాఖకు సహకరించాలి అన్నారు.ఫోక్సో, రేప్ కేసులలో భరోసా సెంటర్ సేవలు వినియోగించుకోవడం జరుగుతుందన్నారు.క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయి అని మహిళా పోలీస్ స్టేషన్ స్నేహిత సపోర్ట్ సెంటర్ భరోసా సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది.అన్నారు పేకాట, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం పబ్లిక్ న్యూసెన్స్ తదితర అంశాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఉన్న బెల్ట్ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు యువతి యువకులు, సహకరించాలి అన్నారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు మరియు ఎన్నికల నిబంధనలు ఎవరైనా ఉల్లంఘించినట్లు డబ్బులు మద్యం పంపిణీ చేస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సుప్రీంకోర్టు డీజేలను నిషేధించడం జరిగింది అన్నారు ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా డీజేలు పెట్టి ర్యాలీలు నిర్వహించినట్లయితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీడియా వ్యక్తులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అన్నారు. ఈ మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్ పాల్గొన్నారు.

# మెరిడియన్ బ్రాంచ్‌లో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్




**సిద్దిపేట(నినాదం):** నేటి రోజుల్లో సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పట్టణ ప్రజలందరికీ అవగాహన కలిగించేలా బుధవారం మేము సైతం అంటూ మెరిడియన్ (లోకల్) బ్రాంచ్ విద్యార్థిని విద్యార్థులు సిద్దిపేట ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట టూ టౌన్ ఎస్ఐ షేక్ అసిఫ్ హాజరై డ్రగ్స్ వాడడం వల్ల జరిగే నష్టాలను మరియు దానిని ఎలా ఆరికట్టాలో విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులు ఎలాంటి వ్యసనాలకు బానిస కాకుండా క్రమశిక్షణతో కష్టపడి చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో "డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థి బాధ్యత" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ అంబటి మహేందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని అభినందించిన ప్రభుత్వ విప్**



**వేములవాడ, అక్టోబర్ 08 (నినాదం):** పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు 24 గంటల్లో 20 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు ఆధునిక పరికరాలు, సిబ్బంది, వసతులతో బలోపేతం అవుతున్నాయని తెలిపారు. వేములవాడ ఆసుపత్రి వైద్యులు చూపిన నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి సమయానికి చికిత్స పొందేలా వైద్యులు మరింత కృషి చేయాలని విప్ సూచించారు. ఆధునిక వైద్య సేవలతో పాటు శుభ్రత, రోగి సేవ ధోరణిలో కూడా ఈ ఆసుపత్రి ఆదర్శంగా నిలవాలన్నారు. వైద్య విభాగం పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి కావడం పట్ల వైద్యులను సహాయక సిబ్బందికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థులను పాఠశాలకు రానివ్వని యాజమాన్యాలు**

**ఆందోళనలో విద్యార్థులు తల్లిదండ్రులు**

**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం):** బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న తమ షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్, జమ్మికుంట ప్రాంతాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు తల్లిదండ్రులు కలిసి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి హుజూరాబాద్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు రాకపోవడంతో తమ పిల్లల విద్య ప్రశ్నార్థకంగా మారిందని తల్లిదండ్రులు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. జమ్మికుంటలోని మాస్టర్స్, ఎస్.వి. హైస్కూల్, విద్యుదయ హైస్కూల్, న్యూ మిలీనియం హైస్కూల్ మరియు హుజూరాబాద్లోని మాంటెస్సోరి, టెట్రా హైస్కూల్స్ యాజమాన్యాలు తమ పిల్లలను స్కూళ్లకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజులు పెండింగ్లో ఉండటం వల్ల బుక్స్, భోజనం ఖర్చులు తమకు భారంగా మారాయని, అప్పులు చేసి పిల్లలకు భోజనం పెడుతున్నామని స్కూల్ యాజమాన్యాలు చెబుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. దీంతో దసరా సెలవుల అనంతరం తమ పిల్లలను కనీసం స్కూల్ ఆవరణలోకి కూడా అనుమతించడం లేదని, దీంతో తమ పిల్లల చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. తమ షెడ్యూల్డ్ కులాల పిల్లల విద్య భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఫీజు బిల్లులను పెండింగ్లో ఉంచకుండా త్వరగా విడుదల చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టకపోతే, విద్యార్థులతో సహా ధర్నాలు, రాస్తారోకాలు వంటి ఉద్యమ కార్యక్రమాలు చేపట్టడానికి వెనకాడబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నారి శక్తి బ్లూ కోర్ట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్**

**సైబర్ నేరాలపై మహిళా పోలీసుల అవగాహన**

**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం):** ఇల్లంతకుంట మండల కేంద్రం లో జిల్లా సిపి ఆదేశాల మేరకు నారీశక్తిలో భాగంగా మహిళా బ్లూ కోర్టు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు ఎక్కువగా 100కు ఫోన్ చేసి వారి సమస్యలను చెప్పుకోవడం జరుగుతుందని వారి సమస్యలను వారి ఉన్నచోట కు వెళ్లి నేరుగా పరిష్కరించేందుకై కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండల కేంద్రంలోనారీ శక్తి లో భాగంగా మహిళా బ్లూ కోర్టు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కళ్యాణ వేదిక ఆవరణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, మహిళలకు సంబంధించిన సమస్యలు ఏవి ఉన్నా ఆ మహిళా బ్లూ కోర్స్ సిబ్బందితో తెలియజేసినట్లయితే వారు వాటికి సత్వరమే పరిష్కార మార్గాలను చూపిస్తారని ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో అమలు చేస్తున్న మహిళా బ్లూ కోర్టు సిబ్బంది సేవలను గ్రామీణ ప్రాంతాలలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు సైబర్ నేరాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన ప్రణాళికతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ

**ఎన్నికల నియమావళిపై ప్రతి పోలీసు అధికారికి అవగాహన ఉండాలి: ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 8 (నినాదం):** స్థానిక సంస్థల ఎలక్షన్స్‌కు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ఎన్నికలను సమర్తవతగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎన్నికల నియమావళి, ఎన్నికలకు సంబంధించి అధికారులు తీసుకోవలసిన చర్యలపై, నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తీసుకోవలసి చర్యలు వివరించారు. ఎన్నికల నియమావళి, ప్రవర్తన పై ప్రతి పోలీసు అధికారి అవగాహన పెంచుకొని ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, జిల్లాలో పోలింగ్ కేంద్రాలు వాటిలో



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, నార్మల్ పోలింగ్ కేంద్రాల లో, ఎలాంటి సమస్యలు లేకుండా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి ప్రతి పోలింగ్ కేంద్రని సందర్శించి వాటి స్థితిగతులు భౌ గోలిక పరిస్థితుల గురించి తెలపాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని తెలిపారు. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని మరియు నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి పై అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ గారు పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచాలని సూచించారు. జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ఈ నెల 21వ తేదీ నుండి 31 తేదీ వరకు నిర్వహించే ఫ్లాగ్ డే కార్యక్రమాలను ప్రతి పోలీస్ స్టేషన్లలో విధిగా నిర్వహించాలని సూచించారు.

**విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు**

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, గణేష్, దుర్గ, దసరా, బతుకమ్మ పండగలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, డిఎస్పి లు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చంధర్, రాములు, ఇన్స్పెక్టర్ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## 24 గంటల్లో 20 ఆపరేషన్లు

**ఏరియా ఆసుపత్రి వైద్యుల ఘనత**

**వేములవాడ, అక్టోబర్ 08 (నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 24 గంటల్లో వివిధ రకాల 20 ఆపరేషన్ లను వైద్యులు విజయవంతంగా పూర్తిచేశారు. ఇందులో సాధారణ కాన్పులు 4, ఆపరేషన్ల ద్వారా 9, కంటి ఆపరేషన్లు 4, జనరల్ సర్జరీలు 2, ఒక ఆర్థో ఆపరేషన్ చేసినట్లు ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా విజయవతంగా ఆపరేషన్లు చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్లు సంధ్య, సోనీ, మాధవి, పిల్లల వైద్యులు సుభాషిణి, చారి, రమణ, ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్, మత్తు వైద్యులు రాజశ్రీ, తిరుపతి, రవీందర్, కంటి వైద్యులు డాక్టర్ రత్నమాల, నర్సింగ్ ఆఫీసర్స్ ఝాన్సీ, జ్యోతి, అనసూయ, బ్లోసమ్ తో పాటు ఇందులో పాల్గొన్న ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. పేద ప్రజలకు రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అంకిత భావంతో అందించాలని తెలిపారు.



## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్

**సరైన ధృవపత్రాలు లేని 105 వాహనాలను స్వాధీనం చేసుకున్నా పోలీసులు**




**కరీంనగర్, అక్టోబర్ 8 (నినాదం):** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్‌లో, వినాయక నగర్ లో బుధవారం రోజున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 105 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 77 బైకులు, 27 ఆటోలు, ఒక ట్రక్ ఉన్నాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.

**మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక:**

మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డీసీపీ హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, ప్రదీప్, సంజీవ్, సదన్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బుధవారం బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, అక్టోబర్ 8 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు కఠినమైన అంశాలు, పాఠాలు నేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. జడ్పీహెచ్ఎస్ లో "బుధవారం బోధన"లో భాగంగా పదవ తరగతి విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు. ఆంగ్ల పాఠం నేర్చుకుంటుండగా ప్రతి విద్యార్థితో ఆంగ్ల పాఠాన్ని చదివించారు. పాఠాలు చదవడంలో మెళకువలు నేర్పారు. అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో బుధవారం బోధన పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కఠినమైన సబ్జెక్టులను నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఇంగ్లీష్ సమర్థవంతంగా నేర్చుకోవడానికి చక్కటి వేదిక అని తెలిపారు. విద్యార్థులు కష్టతరమైన పాఠం పట్ల బుధవారం బోధనలో దృష్టి పెట్టాలని, శ్రద్ధ, అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలల్లోని తరగతి గదులు, వంటగది, విటమిన్ గార్డెన్ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న చిన్నారులతో మాట్లాడి భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం సందర్శన నగునూరు అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. అంగన్వాడీలో భోజనం చేస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లల హాజరు, నమోదు, గర్భిణీ, బాలింతల సంఖ్య వంటి వివరాలు అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి పిల్లల హాజరు పెంచాలని ఆదేశించారు. పల్లె దవాఖాన సందర్శన నగునూర్ పల్లె దవాఖాన"ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవల పట్ల గ్రామస్తులందరికీ అవగాహన కల్పించి, నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ ఉన్నారు.

## కోతుల బెడద తీర్చే వారికే మా ఓటు

**పాతర్లపల్లి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం**



**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం):** జమ్మికుంట, దశాబ్ద కాలంగా గ్రామంలో కోతులు తిరుగుతూ పంట పొలాలు నష్టపోవడంతో పాటు గాయాల పాలు అవుతున్నామని తమ గ్రామంలో కోతుల బెడద తీర్చిన వారికే సర్పంచ్ పదవి కట్టబెడతామని ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో గత పది సంవత్సరాల కాలంగా ఇంటి పై కోతులు ఎక్కువ సంఖ్యలో రావడంతో కప్పులను, గుడిసెలను చెల్లాచెదరగా చేయడంతో పాటు కూరగాయల మొక్కలను పాడు చేస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. పంట పొలాలలో సైతం చేతికి అంది వచ్చిన పంట రాకుండా కోతులు తీవ్రంగా నష్టం చేస్తున్నాయని, ఇంటి నుండి బయటికి వచ్చిన వారికి కోతులు కరవడం వల్ల గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గతంలో ఉన్న సర్పంచులకు అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి తమ గ్రామంలో కోతుల బెడద లేకుండ చర్యలు తీసుకున్న వారికే పదవి కట్టబెడతామని అందరం తీర్మానించుకున్నట్లు వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**కోతులతో తీవ్ర ఇబ్బందులు: చల్లూరి రమేష్**



గత కొద్ది కాలంగా పాతర్లపల్లి గ్రామంలో కోతులు ఎక్కువగా ఉండటం వల్ల బయటికి రాలేకపోతున్నాం. గతంలో ఉన్న సర్పంచ్లకు ఎంపీటీసీలకు ఈ విషయం చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదు. ఈసారి ఎన్నికల్లో నిలబడే అభ్యర్థి తమ గ్రామంలో కోతులు లేకుండా చేస్తే వారికే సర్పంచ్ పదవి కట్టబెడతామని గ్రామస్తులందరం చర్చించుకున్నట్లు వెల్లడించారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (నినాదం):** ఆబాది జమ్మికుంట మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రైతులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు రైతులకు వ్యాధులపై అవగాహన కల్పించి వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ కరీంనగర్ ఏరియా మేనేజర్ నరేష్, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ అఖిల, స్థానిక గ్రోమోర్ కేంద్రం మేనేజర్ అనిల్, ఎఫ్ ఎస్ ఎ భాను ప్రకాష్ రెడ్డి, సి ఇ మురళి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**వేములవాడ, అక్టోబర్ 08 (నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త గంప ఆంజనేయులు, సిద్దిపేట జిల్లా ములుగు మండలం శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ చైర్మన్ విష్ణు జగతి ఆధ్వర్యంలో బుధవారం క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు. శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ చైర్మన్ విష్ణు జగతి ఆదేశానుసారం ఆ సంస్థ కోశాధికారి గంప ఆంజనేయులు విద్యార్థులకు క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్ నెట్ తో పాటు ఇతర క్రీడ సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు క్రీడా కిట్లను అందజేసిన శ్రేయోభిలాషి సేవా ట్రస్టు చైర్మన్, కోశాధికారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భూపతి, మహేష్ రామచంద్రం, శైలజ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి, గ్రామ నాయకులు లింగంపల్లి బాబు, అంబాల శ్రీకాంత్, డాక్టర్ సత్యనారాయణ, అంబాల దాసు, గంప కైలాసం, గంప శ్రీనివాస్, గంప నరేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన డిఆర్ఓ వెంకటేశ్వర్లు

**కరీంనగర్, అక్టోబర్ 8(నినాదం):** జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను బుధవారం డిఆర్ఓ బి. వెంకటేశ్వర్లు రాజ కీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొంద పెట్టడం ఖాయం

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్యాటగడ్డ 20వ వార్డులో బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేసి ఎన్నికల నగారా మోగించారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసాలపై ప్రజలకు వివరించారు. అమలు కానీ, ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి బకాయి పడ్డ డబ్బుల బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. బాకీ కార్డులు అందుకున్న మహిళలు నిరుద్యోగులు, వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలకు బుద్ధి చెబుతూ కెసిఆర్ కు అండగా నిలుస్తామన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.50 వేలు,రైతు భరోసా ద్వారా రూ.76 వేలు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినిలకు స్కూటీలు, వృద్ధుల పింఛన్ల ద్వారా రూ.44 వేలు, వికలాంగుల పింఛన్ల ద్వారా రూ.44 వేలు, కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం, రైతు కూలీలకు



రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని



ఆయన మండిపడ్డారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నిరసన వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## ఊట్లపల్లి ప్రజలరా ఒక్కసారి ఆలోచించండి

**నన్ను ఏకగ్రీవంగా గెలిపిస్తే విరాళం గ్రామానికి ఇస్తా..**

**నిమ్మనగంటి సునీత, చినరాములు.**



**మిర్యాలగూడ అక్టోబర్ 8 (నినాదం) :** ప్రజాస్వామ్యం లో పదవుల కోసం పోటీ పడటం మంచిదేనని మండలంలోని ఊట్ల పల్లి గ్రామ నివాసి నిమ్మనగంటి సునీత, చినరాములు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఎన్నికల వలన సిద్ధాంత పరమైన చర్చకు ఆస్కారం ఉంటుందని,పోటీదారుల గుణగణాలను అంచనా వేసుకొని ప్రజలు ఓటు వేసే అవకాశం ఉంది.కానీ సమకాలీన రాజకీయాలను మనందరం చూస్తూనే ఉన్నాం.పార్టీ సిద్ధాంతాలను పట్టించు కోవడం లేదు.ఎన్నికలలో డబ్బు రాజకీయాలు బాగా పెరిగిపోయాయి. మద్యం,ఇతర ప్రలోభాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ప్రజలు విజ్ఞత తో ఓటు వేస్తున్నప్పటి ఎంతో కొంత ప్రలోభాలకు గురి అవుతు న్నారన్నారు.మద్యం కారణంగా ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు. దీన్ని అరికట్టడానికి నా వంతు ప్రయత్నం చేస్తున్నానని,డబ్బుతో రాజకీయం చేయాలన్నది నా ఉద్దేశం ఎంతమాత్రం కాదు. రానున్న ఎన్నికలలో తాను సర్పంచ్ గా ఊట్లపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా నని అన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా 30 లక్షల రూపాయలను వివరంగా విరాళంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. నాకు అవకాశం ఇచ్చిన గ్రామం రుణం తీర్చుకోవడంగా మాత్రమే దీన్ని భావిస్తున్నాను. బలహీన వర్గాల బిడ్డ గా గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి. రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తా. రాష్ట్రం లోనే ఆదర్శ గ్రామంగా ఊట్లపల్లి ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుకుందామని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలు ఆలోచించి అవకాశం ఇస్తారని ఆశిస్తున్నానన్నారు. ఆసక్తిపై గ్రామ ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరారు.

## పారదర్శకంగా మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ చేపట్టాలి

**ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మద్యం షాపుల దరఖాస్తుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 2025%-%27 సంవత్సరాల ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సులభతర దరఖాస్తు విధానం అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అభ్యర్థులు సౌకర్యవంతంగా దరఖాస్తు చేసుకునేలా దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచడం, అప్లికేషన్ ఫీజు చెల్లించేందుకు అవసరమైన చలానాలను సమయానికి జనరేట్ చేయడం, దరఖాస్తుదారులకు మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్ డెస్కలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం, ములుగు, ఏటూరునాగారం స్టేషన్ల ఎక్సైజ్ సి.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలి

**నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలే**

**కొనుగోలు కేంద్రాలలో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి**

**రైతులు స్లాట్ బుకింగ్ తప్పకుండా చేసుకోవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పత్తి పంటను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా మార్కెటింగ్, పోలీస్, వ్యవసాయ, విద్యుత్, రవాణా, తూనికలు కొలతలు అధికారులతో పత్తి కొనుగోలు ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025–26లో జిల్లాలో 98,260 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని, 11,79,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అక్టోబర్ మాసం తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్, డిసెంబర్ నెలల్లో అధికంగా పంట రాక ఉంటుందని వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువగా మార్కెట్‌లో రేటు పలికితే వెంటనే సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు భూపాలపల్లి, కాటారం మరియు చిట్యాల మార్కెట్ పరిధిలో మొత్తం 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పత్తి తేమ శాతం 8శాతం ఉన్నప్పుడు కనీస మద్దతు ధర రూ. 8,110 గా ఉందని చెప్పారు. రైతులు తమ పత్తిని మధ్యవర్తులు లేదా దళారులకు అమ్మకుండా, కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర పలికినప్పుడు సీసీఐ కేంద్రాలలో అమ్మాలని సూచించారు. జిన్నింగ్ మిల్లుల్లో నీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలని, దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రైతులు పత్తి పంటను జిన్నింగ్ మిల్లు లేదా పత్తి కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లే ముందు 'కప్పాస్ కిసాన్ యాప్' ద్వారా తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ చేయని రైతుల పత్తిని కొనుగోలు కేంద్రంలో స్వీకరించరని స్పష్టం చేశారు. ఈ చర్య రైతుల రాకపోకలు సౌకర్యవంతంగా ఉండటానికి, జిన్నింగ్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ప్రతిరోజు పరిమిత సంఖ్యలో పత్తి లాట్లు స్వీకరించేందుకు ఉద్దేశించిందని తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి అమ్మవద్దని, ప్రైవేట్ వ్యాపారులు లేదా మధ్యవర్తుల వాగ్దానాలకు లోనుకాకూడదని స్పష్టంచేశారు. పత్తి పంట తేమ శాతం పై కరపత్రాలు, అవగాహన ప్రచారం విస్తృతంగా చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అగ్నిప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, జిల్లా అగ్నిపక అధికారి వి సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, జిల్లా తూనికలు కొలతల అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు యజమానులు, మార్కెట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## లారీలలో డీజిల్, టైర్స్, జాకీ చోరీ

**కొయ్యూరు పరిధిలో వరుసదొంగతనాలు**

**వారం రోజుల్లో రెండో సంఘటన**



**మల్హార్ అక్టోబర్ 08 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కొయ్యూరు పరిధిలో గల మూసి యున్న పెట్రోల్ పంపులో నిలిపి ఉన్నలారీ TS 25 T 3004 తాళం పగలకొట్టి లారీ కి బిగించి ఉన్న నాలుగు టైర్స్ తోపాటు స్టెయిన్ టైర్ కూడా విప్పుకువెళ్లి లారీకి సపోర్ట్ గా బండరాళ్లు పెట్టి వెళ్లారు విటీ తోపాటు రెండు బ్యాటరీస్, 120 లీటర్ల డీజిల్ కూడా దొంగతనం చేసుకువెళ్లారు ఇదే కొయ్యూరు లో వారం రోజుల క్రితం రెండు లారీలలో దాదాపుగా 500 లీటర్స్ డీజిల్ దొంగతనం జరిగింది పై రెండు సంఘటనలలో పోలీసుస్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.

## సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్‌పై దాడి.. ప్రజాస్వామ్యంపై మతోన్మాద దాడి

**పార్లమెంట్ మీద ఉగ్రవాదులు చేసిన దాడి కంటే తీవ్రమైంది**

**ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్ : రామగిరి రాజు**



**మహాముత్తారం, అక్టోబర్ 08(నినాదం):** సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్‌పై దాడి ప్రజాస్వామ్యంపై మతోన్మాద దాడి అని పార్లమెంట్ మీద ఉగ్రవాదులు చేసిన దాడి కంటే తీవ్రమైందని ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్, రామగిరి రాజు అన్నారు. బుధవారం మహాముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టులో సంభవించిన ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని దేశవ్యాప్తంగా ఆందోళనకు దారి తీస్తుందన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్పై పై సనాతన హిందూ ధర్మం ముసుగులో 71 సంవత్సరాల వయసున్న ఒక అడ్వకేట్ చెప్పు విసరడం, కేవలం వ్యక్తిగత అవమానం కాకుండా భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపై నేరుగా దాడి అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశ ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత విచారకరమైందని వారు ఆరోపించారు. సనాతన ధర్మం పేరిట అసహనం ప్రదర్శించే, మతోన్మాద ధోరణిని ప్రోత్సహించే దుర్మార్గ వర్గాలు న్యాయవ్యవస్థకే సవాలు విసరడం దేశ ప్రజలను ఆలోచన రేకెత్తిస్తున్నాయని, దళిత సమాజానికి చెందిన గవాయ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు అన్నారు. అలాంటి వ్యక్తిపై దాడి జరగడం అంటే అంబేద్కర్ ఆలోచనలపైనే దాడి జరగడం అని వారు ఆరోపించారు. ఇలాంటి చర్యల వెనుక దేశంలో పెరుగుతున్న మతోన్మాద రాజకీయాలు, కుల ఆధారిత విభజనలను బలపరచే శక్తులు ఉన్నాయన్న అనుమానం కూడా వ్యక్తం చేయవలసి వస్తుందని, సుప్రీంకోర్టులో కూడా రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనలకు స్థానం కలగడం, దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకర మైనదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, హోం మంత్రి వంటి రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు వెంటనే స్పందించి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలని కోరారు. గవాయ్ పై జరిగిన ఈ దాడికి భారత ప్రజలు దీనిని తిప్పికొట్టి, లౌకికతను, సమానత్వాన్ని, న్యాయాన్ని కాపాడే దిశగా ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పులియాల సురేష్, చిర్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలకు "కపాస్ కిసాన్ యాప్" పై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 8 (నినాదం) :** పత్తి కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా "కపాస్ కిసాన్ యాప్" పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఉద్దేశించి ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూగత సంవత్సరం రైతులు పత్తి ని అమ్మేందుకు ఆన్ లైన్ లో తప్పు బుకింగ్ చేసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ సంవత్సరం అలాంటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు.వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు "కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ లో రైతులకు సమస్యలు వస్తే సరైన విధంగా సూచించాలని, ఒకవేళ వారికి కూడా అవగాహన లేనట్లైతే తక్షణమే తోటి ఉద్యోగులు, లేదా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరైన విధంగా స్లాట్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు. "కపాస్ కిసాన్ యాప్" ప్రకారం పత్తి రైతులు అందరు స్లాట్ బుక్ చేసుకోవాలని, అయితే కౌలు రైతులు మాత్రం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. రైతులందరూ ఒకేసారి జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు రాకుండా నిర్ణీత షెడ్యూల్ ను రూపొందించాలని, ఇందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద హ్యాండ్ హోల్డింగ్ పర్సన్ ను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పత్తి సేకరణకు, ఆన్లైన్ పత్తి సేకరణకు తేడాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. అన్ని విషయాలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసినట్లయితే రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తి అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. పత్తిని అమ్మిన మొత్తాన్ని పొందేందుకు రైతులు బ్యాంకు ,ఆధార్ కార్డుల జిరాక్స్ పత్రాలను, వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది . అవగాహన సదస్సులో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మార్కెటింగ్ శాఖ వరంగల్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, డీఏవో శ్రవణ్ కుమార్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ , మార్కెటింగ్ శాఖ అధికారులు , సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి డీసీసీబీ చైర్మన్ ఆర్థిక సహాయం



**మునుగోడు, అక్టోబర్ 8 (నినాదం) :** మునుగోడు మండలం, జమస్థాన్ పల్లి గ్రామంలో, నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు అందుగుల కుశ వారి కుటుంబానికి ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 10000 /- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం నాడు ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్దలు కలిసి వారితో కుటుం బానికి, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి, నాయకులు జాజుల స్వామి గౌడ్, జాజుల శంకర్, జీనుకుంట్ల ముత్యాలు, అందుగుల యాద య్య, జాజుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 8 ( నినాదం) :** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల జాతీయ సేవా సమితి ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని బుధవారం సూర్యాపేట మండలం ఏనుబాముల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో నిరక్షరాస్యత, సీజనల్ వ్యాధులు మూఢనమ్మకాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు మధుసూదన్, సృజన వాలంటీర్లు శ్రీవల్లి, మధు, కోమల్, భాను, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర విషాదంలో రూప్లా నాయక్ తండా

**రూ.10 వేలు ఆర్థిక సాయం అందించిన కిసాన్ పరివార్ నానావత్ భూపాల్ నాయక్**



**డోర్నకల్/సీరోల్ అక్టోబర్ 8(నినాదం) :** మహబూబాద్ జిల్లా సీరోల్ మండలం లోని రూప్లా నాయక్ తండాలో అతి చిన్న వయసులోనే ఇస్లావత్ రవీందర్ మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రముఖ పారిశ్రామికవేత్త యువ దళపతి నానావత్ భూపాల్ నాయక్ రవీందర్ మృతికి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేశారు.విదేశాల్లో ఉండడం వలన రాలేకపోయానని, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు.ఆర్థిక సహాయంగా సీరోల్ మండల ఇంచార్జ్ బానోత్ విష్ణు నాయక్,జిల్లా కో-ఆర్డినేటర్ హరిబాబు,కిసాన్ పరివార్ టీం సభ్యుల చేతుల మీదుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు రవీందర్ కు భార్య నీతూ ఒక పాప (2),బాబు (4) సంవత్స రాలు,తల్లి ఉన్నారు.అతి చిన్న వయసులోనే రవీందర్ మృతి చెందడంతో దిక్కులేని అనాథులుగా పిల్లలు మారారని తండావాసులు బోరునా ఏడిచ్చారు.ఆ కుటుంబం ఆర్థికంగా చాలా వెనుకబడి ఉందని తండావాసులు తెలిపారు.కిసాన్ పరివార్ టీం సభ్యులు మృతుడు ఇస్లావత్ రవీందర్ పాడేను మోసి అంత్య క్రియలు జరిగే చివరి వరకు ఉండి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.ఈ విషాద కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్,హరిబాబు,అశోక్, రామ్మూర్తి నాయక్,మూడవత్ రవి, వెంకటరమణ, శంకర్ నాయక్,యుగేందర్,మహేష్,గ్రామ పెద్ద మనుషులు, తేజావత్ బొజ్జ నాయక్, రామచంద్ర నాయక్, వినోద్ నాయక్,మనోహర్, దశరథ్ ,అజ్మేరా కృష్ణ, జితేందర్ ప్రసాద్, గ్రామ యువ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం



**నల్లబెల్లి, అక్టోబర్ 8: (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బలహీన వర్గాల మాదిగ జాతికి చెందిన మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై నిండు సభలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షులు పరికి రత్నం మాదిగ మాట్లాడుతూ మా జాతి బిడ్డను కించపరిచేలా, అసభ్యకరంగా మాట్లాడటం మానవ హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. తక్షణమే పొన్నం ప్రభాకర్ తన వ్యాఖ్య లను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, ఇకపై ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు కొనసాగితే, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పరికి కోర్నెల్ మాదిగ, బొట్ల మొగిలి మాదిగ, వరకి పవన్, మనుకొండ సూర్య పవన్, మామిండ్ల పెద్ద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని సన్మానించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



**మునుగోడు అక్టోబర్ 8 (నినాదం) :** మునుగోడు శాసనసభ్యులు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మనవరాలు పుట్టిన సందర్భంగా, హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన, మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తుల విప్లవ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, కొనుగోలు చేసిన నూతన వాహనాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన డ్రైవ్ తో ప్రారంభించడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే బత్తుల విప్లవ్ కుమార్ గౌడు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. పాశం సంజయ్ బాబు, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సుర్వి నరసింహ గౌడ్, నాయకులు కొందూరు వెంకటయ్య, కొయ్యడ సైదులు గౌడ్, కామిశెట్టి భాస్కర్ గుప్తా, అంతటి బాలరాజు గౌడ్,పాక చిరంజీవి, రావుల స్వామి, కొరగోని లింగస్వామి, ఎండి కరీం, తొర్పునూరి రవి గౌడ్, బొంగు శ్రీనివాస్ గౌడ్, కేతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో రెండో రోజు అన్నదానం



**కోదాడ, అక్టోబర్ 8(నినాదం):** తెలంగాణ శబరిమల పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూచనలతో బుధవారం అయ్యప్ప మాలదారులకు రెండవ రోజు అన్నదాన కార్యక్ర మం నిర్వ హించారు. దాతలుగా విశాఖపట్నం వాస్తవ్యులు నరసింహారావు పద్మా దంపతులు వ్యవహరించగా, సుమారుగా 250 మంది అయ్యప్ప మాలదారులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం తప్పని సరిగా కావాలని దాతలు ఎవరైనా ఉంటే సంప్రదించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రసాని రవి, వెంకటేశ్వర్లు, నరసింహారావు, శ్రీను పాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవలందించిన ఉపాధ్యాయునికి సన్మానం



**మునుగోడు అక్టోబర్8 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం. శివన్నగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు11 సంవత్సరాలకు పైగా అత్యుత్తమ సేవలందించి గత సంవత్సరం బదిలీపై రాంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లిన లెక్కలపల్లి వెంకటేశ్వర్లు ని మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ శివన్నగూడ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు శారద, అంతంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐతరాజు నాగయ్య వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు జాలం బిక్షమయ్య, సుజాత, సక్కుబాయి, అపర్ణ, సి ఆర్ పి కృష్ణ, వంట సంఘాల మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ (ఎంసీఎంసీ)ని ప్రారంభించిన కలెక్టర్

**ఎన్నికల వార్తలపై నిఘా పెట్టాలని సూచనలు**

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్8(నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ (ఎంసిఎంసి)ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన కలెక్టర్, అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి వార్తపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా వచ్చే వార్తలు లేదా ప్రచారాలు ఏవైనా గమనించిన వెంటనే వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, వాస్తవాధారిత వార్తల ప్రచారంతో ప్రజల్లో విశ్వాసం పెంపొం



దుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, అపోహలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,



కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీఆర్వో విష్ణువర్ధన్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు
# గాయత్రి విద్యార్థులు ఎంపిక



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 08 (నినాదం):** పెద్దపల్లి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జూనియర్ నెట్ బాల్ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు కే.తనీష్ 9వ తరగతి,జి.సాయి చరణ్ రెడ్డి,ఈ. జశ్వంత్ రావు 8వ తరగతి,సత్తా చాటారు.ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి క్రీడల పై ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి గారు,ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం
# మండలాధ్యక్షుడిగా రవికుమార్



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్8 (నినాదం) :** బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షునిగా కాపులపల్లి గ్రామానికి చెందిన సింగారపు రవికుమర్ యాదవ్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ప్రెస్ క్లబులో బుధవారం జరిగిన సమావేశంలో సురేష్ గౌడ్, రవికుమార్ యాదవ్ ఇరువురు మాట్లాడుతూ,బీసీ హక్కుల కోసం, విద్యాఉపాధి, చట్టసభలతో పాటు అన్ని రంగాల్లో బీసీలకు న్యాయంగా దక్కాల్సిన వాటాకోసం ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శిగా ఓదెల మండలం పిట్టలఎల్లయ్యపల్లి గ్రామానికి చెందిన కందుల అశోక్ పటేలును నియమించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో 47 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

**దరఖాస్తుల గడువు అక్టోబర్ 18 వరకు**

**నిర్మల్ ప్రతినిధి ,అక్టోబర్ 8 ( నినాదం) :** నిర్మల్ జిల్లాలోని 47 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తులను దాఖలు చేయాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ తెలిపారు. ఈ లైసెన్సులు 2025 డిసెంబర్ 1వ తేదీ నుండి 2027 నవంబర్ 30వ తేదీ వరకు (అనగా 01.12.2025 30.11.2027) రెండేళ్ల కాలానికి వర్తిస్తాయి. ?దరఖాస్తులను స్వీకరించడానికి అక్టోబరు 18వ తేదీ వరకు గడువు ఉంది. దరఖాస్తుదారుల సౌకర్యార్థం సమాచార నిమిత్తం కార్యాలయంలో ఒక హెల్ప్ డెస్క్ / సమాచార కేంద్రం ఏర్పాటు చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు హెల్ప్ డెస్క్ నుండి దరఖాస్తు ఫారాలను ఉచితంగా తీసుకోవచ్చు. ప్రతి దరఖాస్తుకు రూ. 3,00,000/- (మూడు లక్షలు) చొప్పున నాన్ రిఫండబుల్ ఫీజు చెల్లించాలి. దరఖాస్తు రుసుమును డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలాన్ల రూపంలో "జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అధికారి, నిర్మల్" లేదా "కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, తెలంగాణ ఎట్ హైదరాబాద్" పేరున తీయాల్సి ఉంటుంది. దరఖాస్తు వెంబడి ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మూడు (3) కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పని




సరిగా జత చేయాలి. ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా, ఎన్ని దరఖాస్తులైనా వేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు ఫారాలను కలెక్టరేట్, నిర్మల్ లోని ఐడీఓసీ భవనంలో, 2వ అంతస్తు, రూమ్ నెం.13 లో ఉన్న జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో దాఖలు చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం వచ్చిన దరఖాస్తులను అక్టోబరు 23వ తేదీన జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో లాటరీ (డ్రా) పద్ధతిలో ఎంపిక చేస్తారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఎక్సైజ్ సీఐ మంగమ్మ**



**గోదావరిఖని అక్టోబర్ 08 (నినాదం):** 2025-27 సంవత్సరాలకు గాను రామగుండం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 24 మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవాలని, ఈ దరఖాస్తులకు చివరి తేదీ అక్టోబర్ 18 అని, దరఖాస్తు ఫీజు 3,00,000(నాన్ రిఫండబుల్) డీడీ లేదా చలాన్ రూపంలో చెల్లించాల్సి ఉం టుంది. అని ఈ దరఖాస్తులను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయం, పెద్దపల్లి లో సమర్పించవలసి ఉంటుంది అని సీఐ తెలిపారు. అలాగే ఈ 24 మద్యం దుకాణాలలో 4 మద్యం దుకాణాలు గౌడ కులస్తులకు (గెజిట్ సీరియల్ నెంబర్.43,45, 47,57) 3 ఎస్సీలకు (గెజిట్ సీరియల్ నెంబర్.38,39,42)రిజర్వ్ చేయబడినవి అని, ఇప్పటి వరకు మొత్తం 3 దరఖాస్తులు(గెజిట్ సీరియల్ నెంబర్.44,45,56) రావడం జరిగిందని సీఐ మంగమ్మ తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన
# మొండిగుట్ట బీజేపీ యువకులు



**నిర్మల్ ప్రతినిధి , అక్టోబర్ 8 ( నినాదం) :** మామడ మండలంలోని మొండిగుట్ట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు 50 మంది బుధవారం ఇస్లావత్ బాలాజీ (రిషి కుమార్), బాధవత్ రమేష్, ఉప్పరి భీమేశ్ ఆధ్వర్యం లో ఈరోజు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు మాట్లాడుతూ "దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ప్రజల అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుంది. యువత ఈ ఆలోచనలకు ఆకర్షితులవ్వడం సంతోషకరం" అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను డీసీసీ అధ్యక్షులు కండువా కప్పి, పార్టీ లోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నేనావత్ శ్రీనివాస్, రాథోడ్ వసంత, బోడ సునీల్, దుంగవత్ విజయ్, బోడ గజానంద్, ఆడే ప్రహ్లద్, బోడ రాజు, జాదవ్ కిరణ్ ,మండల కాంగ్రెస్ నాయకులు, మామడ మాజీ జెడ్పిటిసి సోనియా సంతోష్ ,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# పోతలింగన్న ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మనాలి ఠాకూర్



**గోదావరిఖని అక్టోబర్8 (నినాదం) :** మగుండం శాసనస భ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ఈ రోజు పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని పోషమ్మ గుడి ఆవరణలో నిర్వహించిన పోతలింగన్న ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మనాలి ఠాకూర్ , దేవుడి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలో పౌర సదుపాయాలు, ఆలయ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.మనాలి ఠాకూర్ ఈ సందర్భంగా స్థానిక భక్తులు, మహిళలు, యువతతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి అభిప్రాయాలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. బసంత్ నగర్ ప్రాంత ప్రజల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల విషయాలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పాలకుర్తి మండలంలోని ప్రజల విశ్వాసానికి, సాంప్రదాయాలకు గౌరవం ఇస్తూ, ప్రాంతీయ ఉత్సవాలు ఆధ్యాత్మిక వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొనడం తమకు గౌరవంగా భావిస్తున్నట్లు మనాలి ఠాకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రైన్ నుండి కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**హాస్పిటల్‌కి తరలించిన 108 సిబ్బంది**



**గోదావరిఖని అక్టోబర్ 08 (నినాదం):** పెద్దపల్లి జిల్లా రామగుండం రైల్వే స్టేషన్ లో ట్రైన్ నుండి కింద పడి వ్యక్తికి తలకి తీవ్ర గాయం వివరాల్లోకి వెళితే సుమిత్ గుప్తా కరీంనగర్ నివాసి కరీంనగర్ నుండి రామగుండంకు పయనిస్తుండగా రామగుండంలో ట్రైన్ ఆగిన సమయంలో ట్రైన్ లో నుండి పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్పందించిన ఆర్పిఎఫ్ పోలీస్ 108 సిబ్బంది సమాచారం ఇవ్వగా తక్షణమే చేరుకొని ప్రథమ చికిత్స చేసి గోదావ రిఖని గవర్నమెంట్ హాస్పటల్ కి తరలించారు. తన వద్ద పర్స్ లో 2700 రు ఆధార్ కార్డులు,లైసెన్స్, రైల్వే టికెట్ తన వద్ద ఉన్న డబ్బులు పర్సు 108 సిబ్బంది వారు హాస్పిటల్ సిబ్బందికి అందజేశారు.ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పడాల అభిరామ్, పైలెట్ పానుగంటి శ్రీనివాస్ ను హాస్పిటల్స్ సిబ్బంది, పోలీస్ లు అభినందించారు.

# గర్భిణీలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలి

**ఐసీడీఎస్ సీపీడీవో కవిత**

**సుల్తానాబాద్, అక్టోబర్8(నినాదం):** గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వ ల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఐసిడిఎస్ సిపిడిఓ కవిత గర్భిణీలు, బాలింతలకు పి లుపు నిచ్చారు. బుధవారం సుల్తానాబాద్ మండ ల కేంద్రంలోని గడిమహల్ అంగన్వాడి సెంటర్లో ప ట్టణంలోని అంగన్వాడి టీచర్స్అందరూ కలిసి పోషణ మహా కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా సిపిడిఓ కవిత, సూప ర్వైజర్లు స్వరూప,రాజేశ్వరి తోపాటు దయ అరు ణ,సుచరిత,శ్యామల హాజరయ్యారు. ఈ సంద ర్భంగా సిపిడిఓ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు పౌష్టి కాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరో గ్యంగా ఉంటుందన్నారు. ఇలా చేస్తే పిల్లలతో పా టు తల్లి ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నా రు. అలాగే వెయ్యి రోజుల గురించి తల్లులకు వివ రించారు. అనంతరం పిల్లలకు అన్న అన్న ప్రసన్న, అక్షరా భ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శ్రీలత,మేఘమాల,అరుణ, సు భాషిని, అంజలి, కృష్ణవేణి, అంజలి దేవి, హరిప్రి య,సరోజ,సునీత, స్వాతి,పద్మలతతో



పాటు గర్భి ణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, పిల్లల త ల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత




**సుల్తానాబాద్, అక్టోబర్8 (నినాదం):** మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అ ని, డ్రగ్స్మహమ్మారిని కూక టి వేళ్ళతో నివారించా లని బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మిషన్ పరివర్తన, మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలోఅవగాహన కార్య క్ర మం చేపట్టి సిబ్బందికి అవ గాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారి పట్టణాలు దాటి పల్లెలు చేరిం దని ముఖ్యంగా యువత బానిసలై జీవితాలు నా శనం చేసుకుంటున్నారని అన్నారు.సరదాగా మొ దలైన వ్యసనం ప్రాణాలు పోయే వరకు వెంటాడు తుందని చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్న యువత నేరాలకు పాల్ప డేందుకు వెనకాడటం లేదని తెలియజేశారు. అ నంతరం మున్సిపల్ కమిషనర్ సిబ్బం దితో కలిసి ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, దమేనేజర్ అలీముద్దీన్, శ్యామల, సుచరితలతో పాటు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ పాత్రికేయుల సమావేశంలో
# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు అవమానం

**అనుచిత వాక్యాలు చేసిన మంత్రి పొన్నంను పదవి నుంచి తొలగించాలి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ డిమాండ్**

**మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం.. అడ్డుకున్న పోలీసులు**




**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 08 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో ఏదో ఒక చోట మాదిగలకు అడుగడుగున అవమా నాలు జరుగుతూనే ఉన్నాయి.ఇందులో భాగంగా సెప్టెంబర్ 05 ఆదివారం రోజున జూబ్లీహిల్స్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సాటి సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను అవహేళన చేసి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ యావత్ మాదిగలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, మాదిగలను అవమా నించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను వెంటనే మంత్రి మంత్రి పదవి నుండి తొలగించాలని ఎం.ఆర్.పి.ఎస జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ కమాన్ చౌరస్తాలో రాజీవ్ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాట్లాడుతూ,ఆదివారం రోజున హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ను కించపరుస్తూ మాట్లాడడాన్ని మాటల్ని ఖండిస్తూ, పొన్నం ప్రభాకర్ ఆలస్యం చేయకుండా వెంటనే అడ్లూరి లక్ష్మణ్ కు,అలాగే మాదిగలకు తక్షణమే బహి రంగంగా క్షమాపణ చెప్పాలీ లేని పక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని మంత్రి పొన్నం ను హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మంథని చందు,మండల ఇన్చార్జి అంబాల నరేష్,టౌన్ అధ్యక్షులు పెరిక సాగర్,కుక్క అశోక్,పల్లె సదానందం,బొంకూరి నరేందర్,కుక్క శ్రీనాథ్,కుక్క శ్రావణ్ కుమార్,కుక్క వంశీ, ఆరేపల్లి వంశీ,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల
# నామినేషన్ల ప్రక్రియపై ఎస్ఈసీ సమీక్ష




**నిర్మల్‌ప్రతినిధి, అక్టోబర్8 (నినాదం) :** రాష్ట్రంలో జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా, ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కౌమిదిని అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆమె అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్ఈసీ స్పష్టం చేశారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తాన్ని ఖచ్చితంగా వీడియో రికార్డింగ్ చేయాలని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లకు వేర్వేరు గదులు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 9 జెడ్పీటీసీ మరియు 75 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి రేపటి నుంచి అక్టోబర్ 11వ తేదీ వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు వివరించారు. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 12న, ఉపసంహరణ అక్టోబర్ 15న, పోలింగ్ అక్టోబర్ 23న, మరియు ఫలితాలు నవంబర్ 11న ఉంటాయని తెలియజేశారు. నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి ఫారాలు అందుబాటులో ఉంచామని, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, విఎస్టీ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**నిర్మల్ ప్రతినిధి ,అక్టోబర్ 8 (నినాదం) :** బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్పూర్, సారంగాపూర్, లక్ష్మణచందా, మామడ మండలంలో ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించాయని, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు. ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బీజేపీ ప్రభుత్వం ఈసీతో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం, ఈసీ సరైన సమాధానం చెప్పలేదని వారు మండిపడ్డారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షిక వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెర్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది,మండల పార్టీ అధ్యక్షులు తక్కల విద్యాసాగర్ రెడ్డి, బొల్లోజీ నర్సయ్య, పొద్దుల రాజేశ్వర్, బుజంగా శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మాజీ చైర్మన్ లు దేవేందర్ రెడ్డి,చించోలి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దశరథ్ రాజేశ్వర్, మషీర్, సత్యపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి, లక్కడి శంకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, ఈటల శ్రీనివాస్, రఫీ , జైసింగ్, తదితరులు ఉన్నారు.



# నామినేషన్ల ప్రక్రియకు సర్వం సిద్ధం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 8 (నినాదం):** స్థానిక సంస్థల నోటిఫికేషన్ గురువారం ఉదయం 10.30 జారి చేసి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ 9న ఉదయం రాష్ట్రంలో మొదటి విడత నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అన్ని ఆర్.ఓ కేంద్రాల్లో ఎన్నికల నోటీస్ విడుదల చేసి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ప్రణాళికలు పకడ్బందీగా చేపట్టడం జరిగిందన్నారు. గురువారం ఉదయం జిల్లాలో మొదటి విడతలో నిర్వహించాల్సిన 8 జడ్పీటీసీ, 71 ఎంపీటీసీ స్థానాలకు ఉదయం 10.00 కు నోటిఫికేషన్ విడుదల చేసి అక్టోబర్ 9 నుండి 11వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10.30 నుండి 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతుందన్నారు. నామినేషన్ల స్వీకరణకు జడ్పీటీసీకి 8 ఆర్.ఓ నామినేషన్ కేంద్రాలు మండల అభివృద్ధి కార్యాలయాల్లో, ఏపీటీసీకి 21 కేంద్రాలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఎఫ్.ఎస్.టి, సర్వైలియన్ స్టాటిస్టిక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, డీఆర్డీఓ పి.డి ఉమాదేవి, డి.పి.ఓ రఘునాథ్ రెడ్డి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యత ప్రమాణాలు పాటించి

# మద్దతు ధర పొందండి

### ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా రైతులు పూర్తి సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 8 (నినాదం):** ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరారు. బుధవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడుతూ గతంలో లాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు .తిప్పర్తి ధాన్యం కొనుగోలు కేంద్రానికి గత సంవత్సరం 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్న చరిత్ర ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని, దాన్యంలో తేమ ఎక్కువగా లేకుండా , 17% మీంచకుండా తీసుకురావాలని, చెత్త,చెదారం, తాలు వంటి వాటితో తీసుకురావద్దని, ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని, ధాన్యం అమ్మిన రైతులకు 72 గంటల్లో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2 డ్రయ్యర్లను ఏర్పాటు చేయగా, ఒకటి తిప్పర్తిలో మరొకటి మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి మద్దతు ధర పొందేలా చూడాలని అన్నారు. డ్రయ్యర్స్ పై రైతులకు అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గడచిన వారం రోజుల నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని బుధ,గురు వారం రెండు రోజుల్లో జిల్లాలో 100 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్నిటిని ముందుగానే పంపించడం జరిగిందని, ప్రభుత్వం గ్రేడ్ -ఏ ధాన్యానికి 2389 /- రూపాయలు, కామన్ వెరైటీకి 2369 /- రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వనుందని, ఈ సదుపాయాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మద్దతు ధర పొందేందుకు రైతులు ప్రభుత్వం ప్రకటించిన 17 పారామీటర్లను పాటించాలని, తేమ 17% మించకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేదీలవారీగా ఒక షెడ్యూల్ ను రూపొందించి రిజిస్టర్లు నిర్వహించాలని, రైతులందరూ సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు.గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో మొత్తం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం అంతే మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గత ఖరీఫ్లో 2.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయగా, మిల్లర్లు సైతం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే ఈ సంవత్సరం పూర్తిగా 6 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు.ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, తదితరులు ఉన్నారు.



### అయ్యప్ప స్వామి పీఠం ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, అక్టోబర్ 8 (నినాదం):** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో గ్రామస్తులు ద్వారా నిర్మించిన హరిహరాత్మజ అయ్యప్ప స్వామి పీఠం ప్రారంభోత్సవ మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు భక్తి భావంతో నిర్మించిన అయ్యప్ప స్వామి పీఠం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ పీఠం ద్వారా చక్కని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, బండి మాధవరెడ్డి, పొన్నగంటి వెంకయ్య, అంగోతు సర్వేశ్వరరావు, అంగోతు భాస్కరరావు, మట్ట వసంతరావు, సునావత్ వసంతరావు, అంగోతు పాపారావు, కృష్ణ ప్రసాద్, దారావతు నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# క్యాపింగ్ చేసిన చెత్తపై.... చెత్త వేయడంతోనే దుర్వాసన

### డంపింగ్ యార్డ్‌పై వచ్చిన నినాదం ఆర్టికల్‌పై స్పందించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు

### డంపింగ్ యార్డును సందర్శించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు

**జవహర్ నగర్, అక్టోబర్ 8 (నినాదం):** డంపింగ్ యార్డ్ చెత్తను క్యాపింగ్ చేసిన తర్వాత దానిపై మళ్లీ చెత్తను వేయడంతోనే తీవ్రమైన దుర్వాసన వస్తుందని ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని త్వరలోనే రాంకీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అన్నారు. డంపింగ్ యార్డ్ దుర్వాసనపై ఇటీవల నినాదం పేపర్లో వచ్చిన ఆర్టికల్ చదివిన



ప్రజలు డంపింగ్ దుర్వాసనపై డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంత ప్రజలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు రాకేష్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను బుధవారం స్థానిక ప్రజలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ డంపింగ్ యార్డులో చెత్త రోజు రోజుకు పేరుకుపోతుంది తప్పితే సరైన పద్ధతులు వినియోగించడం లేదని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చెత్తను ఎప్పటికప్పుడు క్యాపింగ్ చేయాలని సూచించారు. అనంతరం డంపింగ్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. నివేదికను త్వరలోనే ఉన్నతాధికారులకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, డంపింగ్ యార్డ్ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


నినాదం
ఎడిటోరియల్
జవహర్ నగర్ డంపింగ్ యార్డ్

నినాదం ఎఫెక్ట్



# మాస్ జాతర నుంచి మరో పాట

రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.

# ఓటిటిలోకి వార్-2



బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ప్లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

## 'కమిటీ కుర్రోళ్లు' కాంబో

# మరోసారి రిపీట్





గతేడాది చిన్న చిత్రంగా విడుదలై మంచి హిట్ అందుకున్న 'కమిటీ కుర్రోళ్లు' కాంబో మరోసారి రిపీట్ కానుందా! అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించిన యువ దర్శకుడు యదు వంశీ మరోసారి పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై సినిమా చేయనున్నారు. నిహారిక కొణిదెల నిర్మించనున్నారు. 2026లో ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. 'కమిటీ కుర్రోళ్లు' మూవీతో 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్ తెలుగు సినిమాకు పరిచయమయ్యారు. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా రూ.24.5 కోట్ల వసూళ్లను సాధించింది. అవార్డుల రేసులోనూ సత్తా చాటింది. సైమా, గద్దర్ అవార్డుల్లో సత్తా చాటింది. మరోవైపు నిహారిక కొణిదెల నిర్మిస్తున్న మరో చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు.



NINADAM CINEMA

# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా హెగ్డే

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.

# కాంతారా ఎఫెక్ట్ కోసం చాలా కష్టపడ్డాం

### సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్1. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ కథ, కథనాలతోనే కాకుండా, విజువల్స్ పరంగానూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా టైగర్ సీక్వెన్స్, యాక్షన్ సన్నివేశాలు, రథంపై యుద్ధం, సహజమైన అడవుల్లో తీర్చిదిద్దిన సన్నివేశాలు సినిమాకు ఫ్రెష్‌లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ విజువల్ వండర్ వెనక రిషబ్‌శెట్టి విజన్‌తో పాటు, సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్ విజన్ కూడా ఉంది. తాజాగా ఈ సినిమా మేకింగ్ వెనక ఉన్న ఆసక్తికర విషయాలను అరవింద్ పంచుకున్నారు. కాంతార: చాప్టర్1' 95 శాతం చిత్రీకరణ కర్ణాటకలోని కుందాపురలోనే తీశాం. దాదాపు రెండేళ్ల పాటు చిత్రబృందం అంతా అక్కడే ఉంది. షూటింగ్ జరిగినన్ని రోజులు ఒత్తిడి, నిద్ర లేని రాత్రులు గడిపాం. కానీ, సవాళ్లు స్వీకరించినప్పుడే అసలైన ప్రతిభ బయటపడుతుంది. రోజూ నేను లైట్లతో ప్రయోగాలను చేసేవాడిని. దర్శకుడు అనుకున్నట్లు సీన్ వచ్చేవరకూ ఏ విషయంలోనూ అస్సలు వెనక్కి తగ్గేవాళ్లం కాదు. అటవీ ప్రాంతంలో సరైన లైటింగ్ ఎఫెక్ట్ రావడానికి ఒక్కోసారి వారాల సమయం పట్టేదన్నారు.



